అనుబంధము

Registered No. 1118 | విడిపత్రికలేదు.

ఆంధ్రపత్రిక

Founder K. NAGESWARA RAO | ANDHRA PATRIKA | Editor S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 15-6-41 ఆదివారము MADRAS, SUNDAY JUNE 15, 1941 ★ No. 75

314969

జర్మనీ - ఇటలీ మంత్రుల సమావేశం

ఆక్సిసు ఆస్తులను అమెరికా తీసుకొనుట

మిత్రమండలి సేనలు సిడానును సమీపించినవి

డమాస్కసుచుట్టూ ప్రతిఘటన ఎక్కువగా నున్నది

బెరూటుదాడిముందు బ్రిటిషువిమానములు హెచ్చరికపత్రములు వేసినవి

కిస్వేను విచీసేనలు ఖాళీ చేసినవి

కెయిరో, జూన్ 14:— సిరియాలోని మిత్రమండలిసైనికులు శుక్రవారంనాడు మరికొంత ముందుకు సాగిన వెంటనే దేశంలో అనేకప్రాంతముల ఇంకా ఎక్కువ చొరబడిరి. అని బ్రిటిషు సైన్య ప్రధానస్థానమువారు ప్రకటించిరి.

సిడానుకు అతిసమీపమున చేరినవి

అక్కడక్కడ ప్రతిఘటనవల్లను, దారులు పడగొట్టుటవల్లను, మిత్రమండలిసేన సిరియాలో నెమ్మదిగా ముందుకు సాగుచున్నది. ఇప్పుడు "సిడాను"కు అతిసమీపమునన్నది. అని అధికారసైనికబృందముల వారంటున్నారు. ఇంతకంటె ఎక్కువసంగతులు ఇత్కడ ఏమీ చెప్పలేదు.

సిడానుకు ఉపద్రవము

లండను, జూను 14:— "ఆస్ట్రేలియను దాడులవల్ల సిడాను మరీ మరీ ఎక్కువ ఉపద్రవస్థితిలోనున్నది" అని శనివారంనాడు విచీవార్తాసంఘము ఒక అధికారప్రకటన తెలిపినది.

జర్మనులపట్ల విరోధము

జెరూసలం, జూన్ 14:— సిరియాలో బ్రిటిషువారికి గాని మిత్రమండలివారికిగాని చిక్కిన, లొంగిపోయిన విచీ ఉద్యోగులు, సైనికులు బహిరంగంగా జర్మనులపట్ల తమ విరోధమును తెలుపుచున్నారు. తమకు బ్రిటిషువారిపట్ల విరోధము లేదు, కాని మార్షలు పెటెయినుపట్ల విశ్వాసమున్నదంగతి తెలుపుచున్నారు, అని జెరూసలంలో సైనికప్రతినిధి తెలిపెను.

సిడానునుండి డమాస్కసుమార్గమును చక్కజేయుచున్నారు. అందుకుగాను కోస్తాశ్రేణి వేచియున్నది.

కిస్వెకు తూర్పున బురాకు చుట్టుప్రక్కవాటినడక జరుగుచున్నది. తత్ఫలితముగా విచీవారి రెండవరక్షణశ్రేణిలోనికి బ్రిటిషు సేనలు చొరబడి, అట్లియాసైపునకు నడచినవి. కోస్తాపక్క ప్రతిఘటన తక్కువగా, డమాస్కసుచుట్టు ఎక్కువగా నుండె నని ఆ ప్రతినిధి చెప్పెను.

బెరూటుకు దాడి హెచ్చరిక

లండను, జూన్ 14:— "హెచ్చరిక! రేపు మూడుఘంటలకు బ్రిటిషువిమానములు బేరూటుపై దాడి జరుపును. ఈ ప్రాంతమును ఖాళీ చేయవలసిన దని అరబ్బులకు హెచ్చరిక చేయడమైనది." అను కరపత్రములను జూన్ 8 న బ్రిటిషు విమానములు బేరూటులో పడవేసినవి. సరిగా జూన్ 9 న 3 ఘంటలకు బ్రిటిషు విమానములు బేరూటుపైదాడివెడలి జిల్లాలను తీవ్రంగా బాంబులువేసినవి. సివిలియను జనవట్టం కలుగలేదు. బ్రిటనుకు విరోధముగానున్న అరబ్బులు బ్రిటిషువారి ఈ విశిష్టమైన చర్యవల్ల చాలామారిరి అని అంకారా నుండి రేడియో వ్యాఖ్యాత తెలిపెను.

బ్రిటిషు, ఆస్ట్రేలియను విమానసహాయం

కెయిరో, జూను 14:— సిరియాలోని మిత్రమండలి సేనలకున్న సిరియాకోస్తాన గస్తీతిరుగుచున్న బ్రిటిషు యుద్ధనావలకును బ్రిటిషు, ఆస్ట్రేలియను విమానములు ఆకాశమునుండి సహాయముచేయుచునే యుండినవి. అని మధ్యప్రాచ్య విమానశాఖవారు ప్రకటించిరి. అలెప్పో విమానాశ్రయంపై జయప్రదంగా దాడిజరుపబడినది. మొట్టగా బాంబులు తగిలి ఒక పెద్ద జర్మను బాంబరు నాశనమైన దని అనుకొంటున్నారు. పోరాటవిమానముల సంపునకు చాలా నష్టంకలిగినది. ధూళి మబ్బులు అడ్డంగా ఉన్నా, మంటలు భయంకరంగా రేపుటను పైలట్లు చూడగలిగిరి. స్వతంత్ర ఫ్రెంచి సైనికులకు కూడ బాంబర్లు బాగాసహాయం చేసినవి. అన్ని బాంబులు ఎంచుకొనబడినలక్ష్యములపై బడినవి.

కిస్వేను విచీసేనలు

లండను, జూను 14:— సిరియాలో విచీసేనలు కిస్వేను ఖాళీచేసి, ఇప్పుడు డమాస్కసుకు కొన్నిమైళ్లు దూరమున ఒకరక్షాస్థానం అడ్డంగా నిలబడి యున్నవని లండనులో సాధికారంగా ఇవాళ ఉదయం తెలిపిరి.

సిరియా మధ్యప్రాంతములో బ్రిటిషు సేనలు ఇప్పుడున బాటియేను పట్టుకొని, మెర్జి ఆయూంకు ఉత్తరమున నున్న విచీలారీదళమును తాకుచున్నారు. కోస్తాదగ్గర సిడానుప్రాంతమున బ్రిటిషువారికి కొంత ప్రతిఘటన జరిగినది.

అలెప్పో, పాల్మయిరా సమీపించినవి

అంకారా, జూన్ 14:— ఇరాకునుండి నడచిన బ్రిటిషుసేనలు త్వరగా అలెప్పో, పాల్మయిరా సైపునకు నడుచుచున్నవట.

జర్మను ఇటాలియను ప్రతినిధులు

సిరియాలోని జర్మను ఇటాలియను యుద్ధ విరమణ కమిషను సభ్యులు. తమదేశీయులు అనేకమందితో కలిసి, టర్కీకి వచ్చినారు.

సిరియా విమానరేవులు ఖాళీగానున్నవి

లండను, జూను 14:— డెయిలీమెయిలు విలేఖరి అలెగ్జాండరు క్లిఫర్డు కెయిరోనుండి జూన్ 9 న ఇట్లు తంతి నంపెను:— విచీఫ్రెంచి ఒంటరిగా పోరాడుచున్నది, జర్మను కూడా చేరి పోరుచున్నది. ఇంకా నిర్ధారణగా తేలలేదు. సిరియాస్వయంపాలనము నిష్ప్రయోజకమని యెంచితమ నిపుణులను మూటగట్టుకొని ఇంకా బలిష్ఠమైన స్థానములకు వెళ్లిపోవలసినదని ఉత్తరువు చేసియుండవచ్చును. బ్రిటిషు పరిశీలనవిమానములు సిరియాలోని ముఖ్య విమానరేవులపైకి వెళ్లి చూచివచ్చినవి. డమాస్కసు, అలెప్పో, పాల్మయిరా, రాయట్, హోమ్సున అన్ని విమానరేవులు ఖాళీగా ఉన్నవి. మిత్రమండలి సేనలు సిరియాలోనికి చొరడం ప్రారంభించినప్పుడు అక్కడ జర్మనులుండిరి. ఇప్పుడు వెళ్లిపోయినాడు. పాతఫ్రెంచి విమానములు అక్కడక్కడ ఉండినవి. కొన్ని ఇటాలియను బాంబర్లు పోరాటవిమానములూ ఉండినవి. ఫ్రెంచి మెరేసు విమానములు బ్రిటిషు విమానములను జాగ్రత్తగా వెంబడించినవి. కాని దెబ్బతీయలేదు.

ఫ్రెంచియుద్ధనావలు టూలాను వదలినవా?

లేదని విచీ అధికారంగా తెలిపినది

లండను, జూను 14:— ఫ్రెంచి యుద్ధనావలు టూలాను వదలిన వని అధికారజర్మనువార్తాసంఘమునకు విచీనుండి వార్తవచ్చినది. ఈవార్తను మరెవ్వరు ధృవపరచుటలేదు. కాని ఇదినిజమైనే, ఈ వార్తను బయటికి జర్మను సెన్సారులు పంపనీయడం ఆశ్చర్యంగానున్నదని లండనులో వ్యాఖ్యానించారు.

లేదని విచీ తెలుపుట

ఫ్రెంచి యుద్ధనావలు టూలాను విడిచి వల్లనవార్త నిజంకాదని విచీవారు సాధికారంగా చెప్పిరని నేటిరాత్రి స్విస్సు రేడియో చెప్పినది.

ఇంగ్లాండులో పోస్టుజవానులు స్త్రీలే

యుద్ధావసరములను బట్టి స్త్రీలే అన్నిఉద్యోగాలు చేస్తున్నారు. పోస్టుజవాను పని చేస్తున్నవారికి ఇటీవల గౌనులకు బదులు పరాయి కోట్లు యిస్తున్నారు. రెండు ముస్తాబులు యిందు కినిపిస్తున్నాయి.

ఆఫ్రికాయుద్ధం

(88)

టోబ్రూకు వద్ద శత్రుస్థానము చొచ్చుట

సోల్లం దగ్గర 12 శత్రు శకటముల నాశనము

అబిసీనియాలో యుద్ధచర్యలు తృప్తికరంగా జరుగుచున్నది

బ్రిటిషువిమానములు శత్రువుకు నష్టం కలిగించినవి

కెయిరో, జూన్ 14:— టోబ్రూకును రక్షించుచున్న బ్రిటిషు సేనలు శుక్రవారంరాత్రి శత్రువుపై చొచ్చి, బయటి రక్షణ ప్రాకారములలో శత్రువు పట్టుకొనియున్న ఒక భాగంలోనికి బాగా చొచ్చినవి. అందువల్ల రక్షణసేనల బలం హెచ్చినది. అని బ్రిటిషు సైన్య ప్రధాన స్థానంవారు ప్రకటించిరి.

సోలుం, టోబ్రూకు మధ్య బ్రిటిషు శీఘ్రగామిగస్తీదళములు ఒక శత్రుకాన్వాయిని అటకాయించి 12 శత్రుశకటములను నాశనం చేసినవి.

అబిసీనియాలో చర్యలు

మోగిడిమ్మా ప్రాంతమున యుద్ధప్రక్రియలు తృప్తికరంగా సాగుచున్నవి. బెల్జియను దళము, సామ్రాజ్యసేనలు అక్కడ పనిచేయుచున్నవి. తూర్పు నుండి నడుచుచున్న బ్రిటిషు గస్తీలు జిమ్మాకు 12 మైళ్లకు సమీపించినవి.

ఆసాబు స్థితి

ఆసాబులో విమానాశ్రయము ఇప్పుడు వశపరచుకొనబడినది. బ్రిటిషు సేనలు దిగుట పూర్తి అయినది అక్కడి నీళ్లు, దీపములు వగైరా సౌకర్యములు తృప్తికరంగా పని చేయుచున్నవి.

తూర్పు ఆఫ్రికాలో పాల్గొనిన సేనలు

తూర్పు ఆఫ్రికా యుద్ధములో రాయల్ ఆర్మర్డుకోర్, రాయల్ ఆర్టిలరీ, రాయల్ ఇంజనీర్లు, రాయల్ సిగ్నల్‌కోర్, రాయల్ ఫస్లియర్లు, వెస్టు యార్కుషైరు, కర్నాటిక్ రాయల్ సపోర్టు రెజిమెంట్లు, హైలాండు లైటిక పదాతిదళం, కామరాన్ హైలాండర్లు, ఇండియన్ రాతు పంజాబు రెజిమెంటు, సీక్కు రెజిమెంటు, సరిహద్దు సైన్య రెజిమెంటు, తుపాకిదళము, రాజపుటానా రైఫిల్సు, రాయల్ గర్వాలాలు రైఫిల్సు, మరాఠా లేలికపదాతిదళం, సుడాను డిఫెన్సుఫోర్సు, కింగ్సు ఆఫ్రికన్ రైఫిల్సు, గోల్డుకోస్తా రెజిమెంటు, సైబీరియా రెజిమెంటు పనిచేసినవని బ్రిటిషు యుద్ధకార్యాలయంవారు ప్రకటించిరి.

శత్రువిమానదాడి

టోబ్రూకుపై జూన్ 12 న 18 జర్మను ఇటాలియను విమానములు దాడి వచ్చినవి. నష్టమేమీ కలుగజేయలేదు. ఒక దాడివిమానము కూల్చివేయబడినది.

బ్రిటిషు విమానచర్యలు

కెయిరో, జూన్ 14:— గురువారం రాత్రి బ్రిటిషువిమానములు లిబియాలోని బెంఘాజీపై తీవ్రమైన దాడి జరిపినవి. కిథీడలు మోలులోనున్న రెండు మూడు వేలటన్ను ఓడలకు సూటిగానూ, దగ్గరగానూ బాంబులు తగిలించినవి. మరికొన్ని బరువుబాంబులు బయట మధ్యమోలులపై పడినవి.

అదేరాత్రి మట్టూబా, గజలాలోని విమానావతరణ భూములపై బాంబులు వేయబడినవి. నౌకాదళమునకు చెందనవిమానములు ట్రిపాలీపై దాడిజరిపినవి. స్పానిషు టీలోదగ్గర పట్టణంపడమట ముట్టుకొనినవి.

బార్సి, ఎల్‌గుబ్బా, ఎల్‌గుబ్బా మధ్యగస్తీలో లారీలపై బాంబులువేసి, మరఫిరంగులు పేల్చబడినవి. అనేకబస్లు నాశనం చేయబడినవి. అనేకములు నిరుపయోగమొనర్చబడినవి.

రోడ్సుపైదాడి

రోడ్సులంగరులో కలాటోపై గురువారం రాత్రి దాడి జరుపబడినది. విమానాశ్రయములలో మంటలు దగినవి.

మధ్య అబిసీనియాలో ఇటాలియనులు ఇంకా ఉన్నస్థలములపైన దక్షిణాఫ్రికా విమానములు బాంబులువేసి లారీలపై మరఫిరంగులు పేల్చినవి.

ఈ అన్నిచర్యలకు వెళ్లినవిమానములలో రెండు తిరిగిరాలేదు.

సైప్రస్‌పై శత్రువిమానదాడి

నష్టముకలుగలేదు-ఒకనికి గాయము

నికోసియా (సైప్రెస్), జూన్ 14— శత్రు విమానములు ఒక్కటొక్కటిగా వచ్చి సైప్రెసు ద్వీపమునందు మూడుచోట్ల బాంబులువేసెను. నష్టమేమియు కలుగలేదు. ఒక గ్రామస్థునికి మాత్రము కొద్దిగా గాయములు తగిలెను.

ఇరాకు స్వాతంత్ర్యము గౌరవింపబడును

ఈడెనుగారి సందేశము

రక్షిదాలీమంత్రి తగవులకథ

బాగ్దాదు, జూన్ 14:— ఇరాకుకు మేలుగోరుచును, ఆ దేశస్వాతంత్ర్యమును గౌరవించవలెనని బ్రిటిషువారు ఉద్దేశించుచున్నారనిన్నీ, ఇరాకుసంపదకు, విదేశదౌష్ట్యమునుండి రక్షణకు పూనుకున్న కార్యములలో సహకారమొనర్చుటకు బ్రిటను సిద్ధముగా నున్నదనిన్నీ తెలుపుచును బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెను గారు సందేశమంపినట్లు బాగ్దాదు రేడియో తెలుపుచున్నది.

రక్షిదాలీమంత్రివర్గంతగవులు

జెరూసలం, జూన్ 15:— రక్షిదాలీమంత్రివర్గం ఏవిధంగా తగవులాడుకొని, ఆఖరుకు విచ్ఛిన్నమైపోయిన సంగతి ఇప్పుడు జెరూసలంలో నమ్మదగిన బృందములు తెలుపుచున్నారు. జర్మను రాయబారి డా॥ గ్రాబ్బా నవంబరు 1939 జర్మనీకి తిరిగి రప్పింపబడెను. అతడు సంధి చేసుకొనుమనుచనలతో తిరిగి రాగానే విభేదములు ముగిసినవట. యుద్ధం జరుగుచున్నంతకాలం ఇప్పుడున్న నూనెఒడంబడికలన్నిటినీ రద్దుచేసి, వాటిని జర్మనీకి అనుకూలంగా చేయవలెననిన్నీ, బాగ్దాదు రైల్వేకు ఇరువైపుల 20 కిలోమీటర్ల ప్రాంతమును జర్మనుల రాకపోకలకు మార్గంగా ఇవ్వవలెననిన్నీ, అన్నిఇరాకు విమానాశ్రయములను యుద్ధం జరుగుచున్నంతవరకు జర్మనులకు ఒప్పించవలెననిన్నీ డా॥ గ్రాబ్బా కోరెనట. రక్షిదాలీ అందుకు ఒప్పుకొనసిద్ధంగా నుండెను. కాని అతనిసహోద్యోగులు కొందరు ఒప్పుకొనలేదు. అందువల్ల తిరుగుబాటుదార్ల అధికారము కూలిపోయింది.

స్టెర్లింగు చెల్లించవచ్చును

లండను, జూన్ 14:— ఇరాకు పరిస్థితి బాగుపడుటవల్ల ఇరాకువారు స్టర్లింగు చెల్లించుటకు గల నిరోధములు సోమవాగంనుండి తొలగింపబడునని బ్రైజరీవారు ప్రకటించిరి. స్టర్లింగు ప్రాంతంలో ఎక్కడైనా స్టర్లింగు చెల్లించవచ్చును.

అమెరికాలోని ఆక్సిసురాజ్యాలద్రవ్యం స్తంభింపజేయబడుట

ప్రెసిడెంటు రూజువెల్టుగారి ఉత్తరువు

జర్మనులుఆక్రమించిన రాజ్యాల సొత్తుకూడబందుచేయబడుట

అక్షరాజ్యాలద్రవ్యం అమెరికాలో 20 కోట్లడాలర్లు కలదు

లండను, జూన్ 14:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల బ్యాంకులయందు ఇటలీకిగాని జర్మనీకిగాని నిల్వయున్న ద్రవ్యమంతయును కదలింపబడుటకు వీలులేదనియు, ఉన్నది ఉన్నట్లే ఖాతాబందుచేసి యుంచగలెననియు అమెరికా ప్రెసిడెంటు రూజువెల్టుగారు ఉత్తరువు చేసిరి. ఏదేశమును జర్మనీ ఆక్రమించియున్నదో ఆదేశముల తాలూకు ద్రవ్యంకూడా స్తంభింపజేయబడవలెనని రూజువెల్టు ఉత్తరువు చేసెను.

ఇటీవల అమెరికాలో యుద్ధావసరమైన ఆపద్ధర్మములకు అమలు జరుపవలసిన ఆజ్ఞలు కలిగిన దని రూజువెల్టుగారు ప్రకటించియుండిరి తదనుగుణముగా యీకొత్తఉత్తరువు జారీచేయబడిన దని ఆ ఉత్తరువులో చెప్పబడెను. ఈద్రవ్య స్తంభనమును అమలు జరుపుటకు కావలసిన వ్యవహారచక్రము సాగుచునే యున్నది.

ఈ ఉత్తరువును ఉల్లంఘించినవారికి తీవ్రదండనలు నిర్ణయింపబడినవి.

అమెరికా ప్రభుత్వమునకు ద్రోహము చేయవలెనను సంకల్పముతో అమెరికాలో ఎట్టి కుతంత్రములను సాగకుండుటకై యీ ఉత్తరువు అమలుపరచబడినది. జర్మనీచే ఆక్రమింపబడిన రాజ్యాల తాలూకు అమెరికాలోని ద్రవ్యమునకుకూడా యీ ద్రవ్యస్తంభనఉత్తరువు వర్తించును. అట్టిద్రవ్యం అమెరికావిడిచి ఆదేశాలవారికి పోకూడదు. కాని, ఫిన్లండు దేశీయులకును, పోర్చుగల్లు, స్పెయిను, స్వీడెను, రష్యా, స్విజర్లండు, దేశాలవారికి మాత్రము అమెరికానుండి పైకము బట్వాడా చేయునచ్చును. అందుకు స్పెషలు లైసెన్సులు ఇవ్వబడును.

అక్షరాజ్యాల తాలూకు ద్రవ్యము అమెరికాలో 20 కోట్ల డాలరులవరకు కలదు. ఇదిగాక ఇతరులపేరిట అనేక ఇతర మొత్తములు కూడా ఉండగలవు.

పైజెప్పిన 6 రాజ్యాలవారికి మాత్రం స్పెషలు లైసెన్సులను పొందినపిమ్మటనే అమెరికను పైకమును తీసికొనుటకు అనుమతి యివ్వబడును. తగినంత నమ్మకం హామీ యిచ్చినపిమ్మటనే అట్టి లైసెన్సులు ఇవ్వబడును. పైజెప్పిన 6 తటస్థరాజ్యాలవారు తాము ఆ రీతిగా అమెరికను బ్యాంకులనుండి తీసికొన్నద్రవ్యమును ఇతర దేశాలవారికి అందజేయకు అనిన్నీ యీ ద్రవ్యస్తంభన ఉత్తరవులోని ఉద్దేశములకు భిన్నంగా బిని యోగించకు అనిన్నీ అభయహస్తముల నీయవలెను.

అమెరికా యుద్ధంలోకి దిగవలెను

జర్మను జలాంతర్గాములను వేటాడవలెను

వాషింగటను, జూను 14:— అమెరికాలోని వాషింగటనుపోస్టుపత్రిక ఇట్లు వ్రాయుచున్నది:—

అమెరికా యుద్ధంలోకి దిగాలి అని స్పష్టంగా నేడు అందరు కోరుతున్నారు. మనము యుద్ధసన్నాహములతో ఉన్నయెడల ముసుసులో బేరం పనికిరాదు. అమెరికా ధోరణి హేయంగా ఉన్నదని హిట్లరు హేళన చేస్తున్నాడు. హిట్లరును ఎదిరించి పోరాడవలసిన సమయం మనకు వచ్చింది.

అమెరికా రక్షణ విషయమై సర్వసేనాధిపతిగా నిలువబడిన రూజువెల్టుగారు అమెరికను ప్రాణాలను, అమెరికను సొత్తును రక్షించాలి. జర్మన్నుజలాంతర్గాములను, సముద్రంలో దారులు కొట్టెడి జర్మనునౌకలను వేటాడి ధ్వంసం చెయ్యాలి. అట్లాంటికు సముద్రంలో తన బలం అప్రతిహతంగా చెయ్యవలెనని జర్మనీ ప్రయత్నిస్తోంది. సముద్రాధిపత్యమును హిట్లరు సంపాదించవలెనని ప్రయత్నిస్తే అమెరికా ప్రభుత్వం తప్పకుండా ఎదిరించి పోరాడునని రూజువెల్టుగారు ఇటీవల తమ ఇష్టాగోష్ఠి రేడియో ప్రసంగంలో చెప్పియుండిరి.

బటేవియా రాయబారములు

జపాను ప్రతినిధికి ఉత్తరువులు పంపబడినవి

టోకియో, జూన్ 14:— బటేవియాలో ఇప్పుడున్న జపాను వర్తకరాయబారపు పెద్దకెంకినియోషిజావాకు ఉత్తరువులు పంపబడిన పని నేటిమధ్యాహ్నం సాధికారంగా ప్రకటింపబడెను. జపాను సూచనలను నిరాకరిస్తూ డచ్చి తూర్పుఇండీసు జవాబిచ్చినతర్వాత ఇది జరిగినది.

బ్రిటనుపై శత్రువిమానదాడులు

"అట్లాంటికు యుద్ధంలో బ్రిటను ఓడిపోయె"నని శత్రు కరపత్రము

నైర్ఋతిప్రాంతమున స్వల్పనష్టం

సిమ్లా, జూన్ 14:— లండనునుండి ఈక్రిందితంతి వచ్చినది:— బుధవారం రాత్రి ఈదేశంపైకి దాడివచ్చిన జర్మనువిమానములు తమ మాయాలు బీభత్సవర్యలతోపాటు, కరపత్రములను గుప్పించినవి అట్లాంటికుయుద్ధంలో బ్రిటను ఓడిపోయిందనిన్ని, బ్రిటను ఇక తిండిలేక మాడిపోవలసియుండునన్నిన్ని ఆకరపత్రములలో నుండెను.

ఈసంగతి తెలపడానికి పూర్వపుజిల్లాలో మూడుగ్రామాలను జర్మనువిమానాలు ఎంచి, అక్కడి పొలాలలో వేలకొలది కరపత్రములను కురిపించినవి.

శుక్రవారంరాత్రి జర్మను విమానంపై బాంబులు

లండను, జూన్ 14:— శుక్రవారంరాత్రి కూల్చబడిన ఏడు జర్మను బాంబర్లలో ఒకటి మండుచూ పేలినది. ఆ మండుచున్న శిథిలముపై నాజీ విమానములు ఒక ఘంటపైగా బాంబులు వేసినవి. ఆ విమానంలోని నలుగురు అంతకుముందు దూకిరి. ముగ్గురిని హోంగార్డువారు పట్టుకొన్నారు. నాలుగోవాడు పోలీసులకు స్వాధీనమైనాడు.

ఆదివారం వేకువదాడి

లండను, జూన్ 15:— ఇవాళ (ఆదివారం) వేకువన, చీకటిలో బ్రిటనుపై బాంబులుపడిన వార్తలు వచ్చినవి. నైరృతిలోస్తాలో స్వల్పశత్రు విమానసంచలన ముండినది.

శనివారం సాయంత్రం

శనివారం సాయంత్రం నైర్ఋతి ఇంగ్లాండులో ఒకచోట కొద్దిగా బాంబులు పడినవి. కొంత జనహాని కలిగిన దని దేశభద్రతామంత్రివర్గంవారు ప్రకటించిరి.

శనివారం ఉదయం ఇంగ్లీషుఛానెలులో ఒక జర్మను పోరాట విమానమును బ్రిటిషు పోరాట విమానములు కూల్చింది.

గతివారం 14 శత్రువిమానములు కూల్చబడినవి

లండను, జూన్ 14:— బ్రిటనుపైన ఆ చుట్టుప్రక్కల నేటి తెల్లవారితో అంతమయిన వారంలో 14 శత్రువిమానములు కూల్చబడినవి. ఇందులో 7న్న రాత్రి కూల్చబడినది. తక్కినవాటిలో మూడు రాత్రిదాడి విమానములు, రెండు పగటిపూట కూల్చబడినవి. అదేకాలమున ఈదేశంలో ఒక్క బ్రిటిషువిమానం మాత్రమే నష్టమైనది.

శుక్రవారంరాత్రి యుద్ధం

ఒక బ్రిటిషు రాత్రియుద్ధవిమానము శుక్రవారం రాత్రి జర్మను బాంబర్లతో ఒకవరసగా ద్వంద్వయుద్ధం సాగించినది. హెంకెలు 111 బాంబర్లను కూల్చిరాగానే మరొక జర్మనుదాడి విమానము దెబ్బతీసినది. ప్రక్కకు తప్పి తప్పించుకొని, కొంతదూరం పోగా మరొక హెంకెలు ఎదురైనది. ఉభయులు ఒకేపర్యాయము ఫిరంగులు పేల్చిరి. జర్మను గురితప్పెను. బ్రిటిషు పైలటు అనేకమార్లు సూటిగ తగిలించెను. శత్రువిమానమునుండి తునకలు పడుచుండెను. విమానములు మేఘాలలోనికి దూకినవి.

మరికొన్ని నిమిషాలకు మరొక పోరాటం జరిగినది. ఈ పర్యాయము బ్రిటిషు పైలటు దగ్గరకువేరి కాల్చెను. జర్మనుబాంబరు అదీనం తప్పి క్రిందికిపడుచుండెను. 8000 అడుగుల ఎత్తున నుండుగనే జర్మనుబాంబరు నారింజవర్ణపు మంటలేచి పేలినది.

సాంఘిక కలహాలు తొలగించుటకు

అసహాయోద్యమము సాగించవలసి వుంటుంది

అన్నిమతస్తులలోను నాయకుల కర్తవ్యం

ఆచార్య కృపాలినీగారి ప్రకటన

లక్నో, జూన్ 14:— భారతకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ఆచార్య కృపాలనీగారు సాంఘిక సమస్యలను పరిష్కరించడమును గురించి ఈలాగు ఒక ప్రకటన చేశారు.

"శాంతియుతములైన రాయబారాలు విఫలమైనట్టయితే అహింసాపద్ధతిని సాంఘిక సమస్య నెదుర్కొనుటకు యేదో ఒక విధమైన అసహాయోద్యమమో శరణ్యంగా కనబడుతూవుంది. దౌర్జన్యం పనికిరాదు. మహాత్యాగం చేయడానికి ప్రజలు సంసిద్ధులుగా లేరు. ఇక మిగిలింది అసహాయోద్యమమే. ఇండియాలో యిప్పుడు యేపార్టీకి కూడా ప్రభుత్వాధికారంలేదు. గనుక ఆర్థికవిషయంలోనే అసహాయోద్యమమును జరుపవలసి వుంటుంది. ఇది రాజకీయంగాను, నైతికంగానుకూడా సముచితమై అవుతుంది. కాంగ్రెసువారిదివరకు సత్యాగ్రహం జరిపినప్పుడు బ్రిటిషు సరుకులను బహిష్కరించే వున్నారు.

తమరిని చంపదలచినవారికి ప్రజలు కత్తులను సమకూర్చవలెనా?

దేశంలో దౌర్జన్యమును అల్లరులను కలిగిస్తూ వాటిని ప్రోత్సాహపరస్తూ వున్నట్టి వర్గాలవారికి తదితరవర్గాలవారు సహాయం చేయ నక్కరలేదు. అది వారి కర్తవ్యం కాదు. దేశంలోని ప్రజలను చంపడానికి పూనుకొన్న హంతకులు తమరిని చంపడానికి కత్తులను కొనుక్కునెందుకు చంపబడనున్న దేశీయులు ధనసహాయం చెయ్యవలెనని యేసైతికశాస్త్రవేత్తయైన చెబుతాడా? తమరిని చంపడానికి హంతకులకు కత్తులు దొరకకుండా చెయ్యడమే ఆ దేశీయుల కర్తవ్యముగాని వారికి కత్తులనుసమకూర్చడం కర్తవ్యంకాదు.

జాతీయవాదపక్షం-

సాంఘిక దురభిమానపక్షం

దేశంలో జాతీయవాదపక్షం, సాంఘిక దురభిమానపక్షం యీ రెండు పక్షాలే వున్నాయి. సాంఘికదురభిమానంలేనివారందరు అనగా అన్ని మతాలవారున్నూ జాతీయపక్షంలో చేరవలెను. మతంవ్యక్తులకు మాత్రమే సంబంధించినది గనుక ప్రజల రాజకీయాలతోను, ఆర్థికాలతోను మతానికేమీ సంబంధంలేదు. మతకలహాలు జరిగినపుడు జాతీయవాదులందరు అన్యాయంగా బాధించబడినవారి పక్షమునే చేరవలెను. నిష్పాక్షికమైన విచారణలో అపరాధులని నిర్ణయించబడిన వారిపట్ల జాతీయవాదులందరు కలసి తగిన ప్రతీకారమును జరపవలెను. ఇందుకు జాతీయవాదులందరు నిష్పాక్షికంగాను, పగతీర్చుకొనవలెననే దురుద్దేశం లేకుండాను వుండవలెను. వీరు యితరుల దూషణ భూషణములను లెక్కచెయ్యకూడదు.

బాగా ఆలోచించకుండా అసహాయోద్యమమును ప్రారంభించగూడదు. దానిపని తీరవలెంటనే దానిని నిలిపివేయవలెను. వివిధసంఘాలకు అయిక్యతత్వమును కలిగించడమే ప్రధానాశయముగనక యెసంఘమును సమష్టిగా బహిష్కరించకూడదు. మనుష్యులు జీవించడానికి ముఖ్యంగా కావలసినవికూడా లభించకుండా వుండేలాగు అసహాయోద్యమమును జరపగూడదు. మనుష్యులకు అంగవైకల్యం, ప్రాణాపాయం మొదలైనవి కలిగేలాగు అసహాయోద్యమమును జరుపగూడదు. బహిష్కరింపబడినవారికి యితరులమీద ప్రబలమైన ద్వేషంకలిగేలాగు బహిష్కారమును కొనసాగించగూడదు. శాంతి యేర్పడినప్పుడు బ్రిటిషు సరుకులను బహిష్కరించే వున్నారు.

తమరిని చంపదలచినవారికి ప్రజలు కత్తులను సమకూర్చవలెనా?

దేశంలో దౌర్జన్యమును అల్లరులను కలిగిస్తూ వాటిని ప్రోత్సాహపరస్తూ వున్నట్టి వర్గాలవారికి తదితరవర్గాలవారు సహాయం చేయ నక్కరలేదు. అది వారి కర్తవ్యం కాదు. దేశంలోని ప్రజలను చంపడానికి పూనుకొన్న హంతకులు తమరిని చంపడానికి కత్తులను కొనుక్కునెందుకు చంపబడనున్న దేశీయులు ధనసహాయం చెయ్యవలెనని యేసైతికశాస్త్రవేత్తయైన చెబుతాడా? తమరిని చంపడానికి హంతకులకు కత్తులు దొరకకుండా చెయ్యడమే ఆ దేశీయుల కర్తవ్యముగాని వారికి కత్తులనుసమకూర్చడం కర్తవ్యంకాదు.

జాతీయవాదపక్షం-

సాంఘిక దురభిమానపక్షం

దేశంలో జాతీయవాదపక్షం, సాంఘిక దురభిమానపక్షం యీ రెండు పక్షాలే వున్నాయి. సాంఘికదురభిమానంలేనివారందరు అనగా అన్ని మతాలవారున్నూ జాతీయపక్షంలో చేరవలెను. మతంవ్యక్తులకు మాత్రమే సంబంధించినది గనుక ప్రజల రాజకీయాలతోను, ఆర్థికాలతోను మతానికేమీ సంబంధంలేదు. మతకలహాలు జరిగినపుడు జాతీయవాదులందరు అన్యాయంగా బాధించబడినవారి పక్షమునే చేరవలెను. నిష్పాక్షికమైన విచారణలో అపరాధులని నిర్ణయించబడిన వారిపట్ల జాతీయవాదులందరు కలసి తగిన ప్రతీకారమును జరప

న్యూయార్కు రేవులో మందుగనులనాటుట

(88)

పైనికులబసాధకంకొరకు నాటబడుచున్నవి

మందుసామగ్రిగల నీటిగనులు నాటబడును

వాషింగటను, జూను 14:— అమెరికా సంయుక్తరాష్ట్రములలో న్యూయార్కు రేవునందు సముద్రములో మందుగనులు నాటబడునని అమెరికానౌకాదళశాఖవారు తెలియజేయుచున్నారు.

యుద్ధశాఖవారే యీ పని చేయించుచున్నారు. నౌకాదళసైనికులు ఇటువంటి యుద్ధావసరకార్యములందు తర్ఫీయతు చేయబడు నిమిత్తము యీ మందుగనులు నీటిలో నాటబడుచున్నవి గాని, న్యూయార్కు రేవును రక్షించుటకొరకు కాదు సైనికుల తర్ఫీయతు కొరకై ఇటువంటిపనులు ఇదివర కొకమారుగా చేయబడెను. ఇప్పుడుకూడా ఆ పనినే చేయుచున్నారు. కాని ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులవల్ల యిప్పుడు జరుగుచున్న యీ పనినిగూర్చి యింత హడావుడిగా చెప్పుకొనుచున్నారు. అని నౌకాశాఖవారు ప్రకటించిరి.

సాధారణంగా సాధకంకోసం నాటేటటువంటి నీటిగనులు కాకుండా మందుసామగ్రితో, దట్టింపబడిన మందుగనులే నాటబడునని తెలియుచున్నది. ఇవి రేవుకాపుదల కొరకే లేక సైనికసాధకంకొరకో తెలియజేయబడలేదు. మందుగనినుండి సముద్రతీరమువరకు అనగా సాండిహూకువరకు ఇనుపత్రాళ్లు ఉండును. చతుర్ముఖమైన ప్రదేశంలో మందుగనులు నాటబడును. సాండిహూకు ద్వీపస్తంభానికి రెండుమైళ్లదూరంలో మందుగనులు నాటబడును. ఒకదిశగా వేయగజాలు దూరం మందుగనులు విస్తరించును. మందుగనులున్న చోటు నుర్తుమాపుటకై ఎర్రని కటాహములు (గంగాళములవంటివి) నీటిపైన తేలుచుండును రేవు ఆదివారంనుండి సెప్టెంబరు 30 తేదీ వరకు మందుగనులు నాటబడియుండును మందుదట్టించిన గనులు నాటబడినయెడల ఆప్రాంతమంతటను నిరంతరము పహరాయించబడును.

లా ఏంజెల్సులోను సాండీగోవద్దను నౌకారక్షణ కార్యములు

లా ఏంజెల్సురేవువద్దను సాండీగోవద్దను కొన్ని నౌకారక్షణ కార్యములు చేయబడునని నావలకు గతవారం హెచ్చరిక చేయబడెను. జలాంతర్గాముల పట్టుకొను నావలు విస్తరింపబడునని తోచుచున్నది. కాని ఆవిషయమై అధికారులు లేమియు చెప్పియుండలేదు.

రూజ్వెల్టుగారి అస్వస్థత

వాషింగటను, జూను 14:— రూజువెల్టుగారు యింట్లోనుంచి కదలటంలేదు. కొద్దిగా జ్వరం తగిలినది. ఏదైనా తేలిక పనిమాత్రమే చేయవలసినదని డాక్టరు చెప్పినాడు.

అమెరికాలో సమ్మెలకు ప్రతిక్రియ

కార్మికులతో 2 సం॥కు వడంబడిక

వాషింగటను, జూన్ 14:— అమెరికా ప్రభుత్వపు కార్మికశాఖవారు అట్లాంటిక్ కోస్తాయందున్న 55 నౌకానిర్మాణశాలల యజమానులకు ఒకవ్యవహారపద్ధతిని సూచించిరి.

సమ్మెలు జరగకుండా నివారించుటకు 2 సం॥లవరకు వర్తించెడి వడంబడికను కార్మికులతో వ్రాసుకొనవలెను.

అమెరికా స్వాతంత్ర్య రక్షణమునకు పోరాడవలెను

మార్గంధూగారిపుపన్యాసము

అమహర్షు, జూన్ 14:— అమెరికా ప్రభుత్వపు ఖజానాకార్యదర్శియగు మార్గంథూగారు అమహర్షు కాలేజీ విందు సందర్భములో నేడు ఇట్లు పుపన్యసించిరి. అమెరికా స్వాతంత్ర్యరక్షణకై పోరాడవలెను. ప్రజాపీడన మెసర్చుచున్న నిరంకుశాధిపత్యము విజృంభించుచున్నది. మన ప్రాణమానధనములకు గూడా ప్రమాదము వచ్చుచున్నది. మనము నిలువబడి పోరాడవలెనో వొంగి పలాయనంచేయవలెనో అను సంగతిని నిర్ణయించవలసిన సమయము వచ్చినది.

బ్రెస్టుపై మరల దాడి

(88)

జర్మను యుద్ధనావలపై బాంబులు

రూరులో ష్వెర్జిజిల్లాలో అబుతనష్టం

సెయింటు ఓమరు విమానాశ్రయములపై బ్రిటిషువిమానముల దెబ్బ

లండను, జూన్ 14:— శుక్రవారం రాత్రి బ్రిటిషువిమానములు జర్మనుయుద్ధనావలను, పారక్ హోస్టను, గ్నిసెనో, ప్రిన్సుయుజీనీ ఉన్న బ్రెస్టుడాకులపై దాడి జరిపి, అనేకబాంబులను వేసినవి ఆ యుద్ధనావ లుండినచోట్లకు బాంబులు, తగిలినట్లుగమనించబడెను. డాకు ప్రాంతాలలో అనేకబాంబులు వేయబడినవి. అని విమాన మంత్రివర్గంవారు తెలిపిరి.

రూరులో ష్వెర్జిజిల్లాకునష్టం

నిన్నరాత్రిరూరుపై బాంబర్లు తీవ్రమైనదాడిని మళ్లీ సాగించినవి. ష్వెర్జి అనుపారిశ్రామిక ప్రాంతంపై తీవ్రముగా బాంబులు వేయబడెను. విస్తారమైననష్టం కలిగించబడెను.

ఈచర్యలకు వెళ్లినవాటిలో ఒకవిమానం తిరిగిరాలేదు. ఇదిగాక కోస్తావిమానములు రాత్రిపూట ఛానెలులోని శత్రునావలపైన దాడిజరిపి బ్రిటానీలోని విమానాశ్రయములపై బాంబులువేసినవి. ఈ విమానములు రెండు తిరిగిరాలేదు.

సెయింటు ఓమరు

విమానభూములపై దాడి

శనివారంనాడు ఉత్తర ఫ్రాన్సుపైకి బ్రిటిషు పోరాటవిమానములు, బాంబర్లు బలంగావెళ్లి సెయింటు ఓమరుదగ్గర రెండు విమానభూములపై జయప్రదంగా దాడిజరిపినవి. భవనములపై బాంబులు సూటిగా తగిలినవి. రెండు జర్మను పోరాటవిమానములు కూల్చబడినవి. ఉదయం కూల్చబడినవి మొత్తం నూడు అయింది. ఒక బ్రిటిషుబాంబరు కనబడలేదు.

అట్లాంటిక్ యుద్ధవిమానాధికారి

కోస్తావిమాన సర్వసేనాని సర్ ఫిలిప్ జాబర్టు నేడు అట్లాంటిక్ యుద్ధంలో విమాన వ్యవహారముల ఛార్జి తీసుకొనుచున్నాడు. అతనికి తాత్కాలికంగా ఏర్‌చీఫ్ మార్షలు హోదా యివ్వబడినది. అతనికి కొత్తఉద్యోగము నిన్న ప్రకటింపబడెను.

రాబిన్‌మూరు నౌకా విహారము

నౌకలో జనం సుప్రాతికవంతు మరణించిరి

అమెరికా ప్రభుత్వపువెఖరి

వాషింగటను, జూన్ 14:— అమెరికా ప్రభుత్వసహాయ కార్యదర్శిగారను సమ్నరు వెల్సుగారు పత్రికా ప్రతినిధులతో నిట్లు చెప్పిరి.

చాలామంది అమెరికను పౌరులు స్త్రీలు బిడ్డలతో సహా రాబిన్ మూరు నౌకలో ప్రయాణము చేయుచుండగా అట్లాంటిక్ సముద్రములో నట్టనడుమ అది ముంచబడెను. దానిలో నావికులు ప్రయాణికులు మొత్తం జనంలో సుప్రాతికవంతు మరణించిరి. అమెరికానుండి ఇంగ్లండుకు యుద్ధసంబంధమైన సామగ్రిని తీసుకొని పోవు నావలను ముంచివేస్తామని జర్మనులు బెదరిస్తున్నారు. రాబిన్‌మూరులో అటువంటిసామగ్రి ఏమీన్నీ లేదు. యుద్ధరంగములో జేరిన ఏచేవుసున్ను అది పోవుట లేదు. ఆ నావలో నుండి తప్పించుకొని బతికినవారు ఇటలీకి జేరినారనువార్త అసత్యము అని ఇటలీలోని అమెరికను రాయబారి తెలియజేస్తున్నాడు.

రాబిన్‌మూర్ అను అమెరికను వర్తకనావను జర్మను జలాంతర్గామి ముంచివేసినందున అమెరికా ప్రభుత్వము అధిక్షేపించుచు జర్మను ప్రభుత్వమునకు తెలియజేసింది. ఇకముందు అమెరికను వర్తకనావలకు ఫిరంగులు సమర్పచవలసినదని అమెరికా శాసనసభవారు అభిప్రాయపడుచున్నారు. అందుకొరకై కావలసిన ఫిరంగులు నౌకాదళశాఖవారి గిడ్డంగులలో తయారుగా నున్నవి. క్రొత్తనిగూడ తయారు చేయబడుచున్నవి.

రాబిన్‌మూర్ నౌకలోని నావికులు కొందరు బ్రతికినచ్చినవారు సెర్నారాలూ కోలోని రెసిఫీరేవులోనున్నారు. అమెరికను ప్రభుత్వపు రాయబారవర్గకార్యదర్శియగు ఫిలిప్సుగారు అచ్చటికి వెళ్లి వారితో మాట్లాడి వివరమును తెలుసుకొని, విమానము మీద యూరుకు నగరము తిరిగి వచ్చుచున్నారు. రాబిన్‌మూరు నౌకను ముంచిన జలాంతర్గామి ఫోటోను కూడా తీసుకొనివచ్చుచున్నారు.

సంగ్రహ వార్తలు

ఆఫ్గన్ రాజును జహీర్‌షా వారికి నూతన కుమారుడు పుట్టెను. అతనికి, మహమ్మద్ నాదిర్‌ఖాన్ అని పేరు పెట్టిరి.

* * *

భారత ప్రభుత్వ సైనికశాఖను ఇకమీద ఒక అడిషనలు సెక్రటరీని, డిప్యూటీ సెక్రటరీని, అండరు సెక్రటరీని నియమించుటకు నిశ్చయించుకొన్నారు. ప్రస్తుతం సెక్రటరీగా నున్న ఆగిలీవుగారే ఇంతవరకూ పనిచూచుకుంటున్నారు.

* * *

యుద్ధభీమా ఆర్డినెన్సు క్రింద దీసుకొనబడిన పట్టాలకు, 1941 సెప్టెంబరు 30 వ తేదీతో ముగిసే మూడుసెలలకు ప్రీమియము ఇదివరకు వలెనే నూటికి ఒక అణా చొప్పున వసూలుచేయుటకు ప్రభుత్వంవారు నిశ్చయించుకున్నారు.

* * *

సైనికశాఖలో పని చేస్తున్న రిజిస్టర్డు అకౌంటంటులు వార్షికరుసుమును చెల్లింపనవసరము లేకుండి మినహాయించుటకు భారత ప్రభుత్వమువారు కొన్ని క్రొత్త నిబంధనలను ప్రకటించిరి.

* *

పూర్వపు, కలకత్తాలోని ఫోర్టువిలియం కళాశాల తొలూకు కొన్ని, అమూల్య గ్రంథాలను వ్రాతప్రతులను, కలకత్తా విశ్వవిద్యాలయమువారికి ఎరువొసగుటకు భారత ప్రభుత్వమువారు నిశ్చయించుకొనిరి. ఈ యెరువుకు వాయిదాలేదు.

* * *

మే 31 తేదీతో ముగిసే 11 నెలలలోను ప్రభుత్వ రైల్వేల ఆదాయం 356 లక్షలు. వెనుకటి వత్సరమీ కాలపు ఆదాయంకంటె ఇది 20 లక్షలధికము. ఏప్రిలు 1 నుండి మే 31వ తేదీవరకు మొత్తముఆదాయము 19.56 కోట్లు. వెనుకటి వత్సరముకంటె ఇది రు 76 లక్షలధికము.

* * *

విదేశస్త్రీలుగూడ

ఇంగ్లాండులో విదేశస్త్రీలుగూడ 16 సం॥నుండి 50 సం॥లలోపు వారంతా దేశసేవకై రిజిస్టరు కావాలని ఉత్తరువు చేయబడిరి. ఆంగ్లస్త్రీలరిజిస్ట్రేషనుయిదివరకే జరిగింది. బెల్జియం, జకోస్లావాకియా, ఫ్రాంసు, నెదర్లండ్సు, నార్వే, పోలండు జాతులవారందరు సర్వీసులో చేరాలి. చేరకుంటే 3 నెలలు శిక్ష, రూ 100 పౌనులు జరిమానా విధించబడును.

* *

నావికులు దొరుకుట

"ట్రెసిలి లివియను" అను స్టీమరులోని నావికులు ఉద్యోగులు 46 గురు, ఉత్తర అట్లాంటికుసముద్రమునందు న్యూఫౌండలండు తీరానికి 350 మైళ్ల దూరాన కనబడగా రక్షించితినని "డాని" అను అమెరికాస్టీమరు రేడియోవార్త పంపెను. అంతా క్షేమం, ఎవరు పోలేదని ఆవార్త తెల్పుచున్నదిగాని, ట్రెసిలిను అను బ్రిటిషునావ ఏమయినదో తెలుపలేదు. అది సామాన్యనావ.

* * *

చర్చిలుకి బిరుదు

అమెరికాలో రాచస్టరు విశ్వవిద్యాలయం వారు చర్చిలుగారికి డాక్టఆఫ్ సివిలులా అను గౌరవబిరుదు ఒసంగుదురు. ఈ విశ్వవిద్యాలయం 91 వ వార్షికోత్సవం సోమవారం జరుగునపుడు, చర్చిలుగారి తరపున ఆర్థిక యుద్ధమంత్రి కార్యాలయం డైరక్టరను ప్రఫెసర్ నిమోలుపోలుగారికి యీ బిరుదొసంగబడును. చర్చిలుగారు అందుకొనుచు రేడియోద్వారా 8-45 గం. మాట్లాడెదరు.

* * * *

యుగోస్లావియారాజును ప్రిన్సు జార్జిగారు తిరిగి 18 సం॥ల కు యుగోస్లావియా చేరిరి. 1923 నుండి వీరు నిష్క్రియందు చికిత్సనొందుచుండిరి. 1934 లో మార్సెలీసునందు హత్యగావింపబడిన అలగ్జాండరు రాజుగారి అన్నయగు ఈతడు అంతకుముందు కొన్నేళ్ల క్రిందటనే రాజ్యాధికారం త్యజించియుండెను.

* * *

అమెరికాలో 20 లక్షల మంది జక్కచేరియులుగలరు. హిట్లరిజము యూరోపులో అంతా మొదలుకొని యుద్ధం కొనసాగింతుమను బ్రిటిషువారి ప్రకటనను కొనియాడుచు, వారికి తోడ్పడెదమని భాసచేయుచు వీరో ప్రకటనగావించి లండనులోనున్న జక్కకార్యాలయమునకు పంపిరి.

* * *

అమెరికాలో యుద్ధవిమానాలు టాంకులు తయారు చేయుటకై మోటారుకారుల ఉత్పత్తి యిదివరకు నూటికి 10 చొ॥న తగ్గించిరి. ఇపుడు మరో 30 లేక 40 వరకు తగ్గించుటకు యుద్ధశాఖవారు ఏర్పాటు చేయుచున్నారు.

* * *

ఇండియా ప్రభుత్వంవారు నియమించిన వస్త్ర పేక్షకులు అద్వైజరీబోర్డు సభ్యులు 15 మందిలో ఆంధ్ర మెడికలు కాలేజికి చెందిన డా॥ పి. కుటుంబయ్యగారు, మదరాసు మెడికలు కాలేజికి చెందిన డా॥ ఎస్. రాజగోపాలుగారు గలరు.

జర్మనీ-ఇటలీ మంత్రుల సమావేశం

రిబెనుట్రాప్ - కైనోగార్లు వెన్నిసులో

క్రోషియా మంత్రి గూడ

యుగోస్లావియా వంచకోడానికా?

రోము, జూను 14:— కొంటుకియానోగారు నేడుదయం వెనిసు నగరమునకు వచ్చిరి. రోములోనున్న జర్మను మంత్రి ప్రిన్సు బిస్మార్కుగారు గూడ వారి వెంట వచ్చిరి. బిస్మార్కు రాకుమారుడు జర్మను రాయబారి మరణమునే నేను గారిబదులుగ వచ్చుచున్నారు. క్రోషియా దేశపు మంత్రి (అక్షరాజ్యాల కీలుబొమ్మ) పెరిచిగారుగూడ వెంట వచ్చిరి.

జర్మను వార్త యిట్లు తెల్పుచున్నది.— రిబెనుట్రాఫ్‌గారు నేడురాత్రి వెనిసు రాగా, కొంటు కియానోగారు వారిని కలుసుకొనిరని వార్త వచ్చెను. అక్షరాజ్యాల మంత్రు లిరువురు యీసాయంకాలం ఒకే చోట గడిపెదరు.

యుగోస్లావియా విభజన

వీరెందుకు సమావేశమయ్యిరో యింకా ప్రకటింపబడలేదు. కాని క్రోషియా రాజకీయవేత్తగూడ పెరిచిగారువెంటను వచ్చడంచేత యుగోస్లావియాను ముక్కలుకొట్టి పంచుకొనడంగూర్చి వీరు ఆలోచిస్తున్నారని అనుకోవచ్చును.

క్రోషియా బడబడికలో చేరుట

క్రోషియా రాజ్యం అక్షరాజ్యాల చేస్వాధీనపడినది. త్రిరాజ్యపు బడబడికయందు చేరతానని ప్రకటించుటచేత రిబెట్రాఫ్ కైనోగారు వెనిసులో సమావేశ మగుటకు కారణమయినదని స్విసురేడియో తెల్పుచున్నది.

డా॥ పవిలిచిగారు క్రోటులో జర్మను విద్రోహిగపనిచేసినవారు. జగ్రెబువిడచి తన క్రొత్తమంత్రులను లాగ్కో విచిగారితోను వెనిసుపోయిరని జర్మనువార్త తెల్పుచున్నది

అమెరికా సంయుక్త రాష్ట్రాలలో యుద్ధ సామగ్రుల నిర్మాణం

మిల్లుల యజమానులున్ను కార్మికనాయకులున్ను వాగ్దానం చేయుట

కరాచీ, జూన్ 14:— అమెరికా సంయుక్తరాష్ట్రాలలో యుద్ధసామగ్రుల నిర్మాణ విషయంలో తాము స్వార్థపరత్వమును పూర్తిగా త్యజిస్తామని 16000 మంది మిల్లు యజమానులు (ఇండస్ట్రియలిస్టు) ప్రాడక్షను మేనేజిమెంటు డైరెక్టరు విలియం నడుసేనుగారికి వ్రాతమూలకంగా తెలియజేశారు. లేబరుల ఫెడరేషనుకు చేరిన 50 లక్షలమంది కార్మికుల పక్షమున ఫెడరేషను కార్యసంఘంవారు కూడా యీలాగే ఒక ప్రకటన చేశారని లండను నుంచి కామర్సు చేంబర్సు ఫెడరేషనువారు కరాచీ చేంబరువారి కివాళ తంతివార్తను పంపారు. (అ. ప్రె.)

రషియారాయబారి

రోము, జూన్ 14:— రుమేనియాలోనున్న రషియారాయబారి లావరెంటివుగారు కొద్దిరోజులలో బుకారెస్టునగరం విడనెదరనియు, మాస్కోనుండి చార్జిడిఅఫేయర్సు ఉద్యోగి కోస్కోవుగారు బుకారెస్టుకచ్చిరనియు తెలియవచ్చెను.

రెండు కొత్త అమెరికను డిస్ట్రాయర్లు

బోస్టన్, జూన్ 14:— రెండు కొత్త డిస్ట్రాయర్లు, ఫారెస్టు, ఫిన్ ఇవాళ బోస్టన్‌లో నీళ్లలోనికి దింపబడినవి. వీటిని 1 సంవత్సరం లోపునే నిర్మించిరి.

వేగాన్ సేనాని

విచీ, జూను 14:— ఉత్తరాఫ్రికాలో ఫ్రెంచి సర్వసేనాని వేగాన్ మొరాకోలో తనిఖీజరిపి, ఇప్పుడు ఆల్జియర్సులో నున్నాడు. అతడు విచీకి తిరిగివచ్చెనను వార్త నిజంకాదంటూ ఈసంగతి తెలుపబడినది.

కీ॥ శే॥ దాసుమాధవరావు స్మారకచిహ్నము

అల్లూరులో టౌనుహాలు

జూలై 6 వ తారీఖున తెరువబడును

కీ॥ శే॥ దాసుమాధవరావుగారి స్మారకచిహ్నముగా శ్రీ డా॥ వంగల శివరామగారును, వారిధర్మపత్ని శ్రీమతి వాణీబాయిగారును కృష్ణాజిల్లా కైకలూరు తాలూకా ఆలూరు గ్రామములో నిర్మయించిన దాసుమాధవరావు మెమోరియల్ టౌనుహాలు జులై 6 వ తేదీన మదరాసు లేబర్‌కమిషనరు శ్రీ వి. రామకృష్ణగారిచే తెరువబడును.

ఈ టౌనుహాలులో గ్రంథభాండాగారము పఠనమందిరము కలవు. అల్లూరు, పరిసరగ్రామప్రజల కిది చాల ఉపయోగకారిగా నుండును. కృష్ణాజిల్లాలో గ్రామపునర్నిర్మాణ కార్యక్రమమునం దిది ప్రథమయత్నముగా నుండెను.

తాయిప్రభుత్వమును కూలద్రోయుకుట్ర

(88)

బ్రిటిషువారు పన్నుచున్నారని జపానుపత్రిక ప్రకటించుట

వట్టి అబద్ధపు పోకిరివార్తలు అని తెలుపుట

బంకాకు, జూన్ 14:— "జపాను పక్షపాతంగానుండు ప్రస్తుతపు తాయి ప్రభుత్వమును కూలద్రోయుటకు బ్రిటిషువారు పన్నాగము చేయుచున్నారని ఒక జపానుపత్రిక వార్తప్రకటించినది.

ఇది "నమ్మదగని అబద్ధం- పోకిరివార్త" అని తాయి రాజకీయబృందములవారన్నారు.

ఇలా పన్నాగం చేయుటకుమారుగా, మలయాలోని బ్రిటిషుఅధికారులు పీనాంగులోనున్న కొంతమంది తాయిప్రవాసులను మలయా తాయిపరిపాలనకు ఇంకాదూరంగా వెళ్లమని ఆజ్ఞాపించిరి ఈప్రవాసులు తాయిలాండులోని ప్రస్తుత హయాంకు విరోధులు.

తాయిలాండుకు బ్రిటనుకు తాయిలాండు చైనాకు మనస్తాపము కలిగించుటకు చేయుచున్న ఈ యత్నములకు తాయి రాజకీయ బృందములు విచారించుచున్నారు.

పీచీ ప్రభుత్వముతో విభేదములు

రాయబారవర్గములోని ప్రముఖుని రాజీనామా

వాషింగ్టన్, జూన్ 14:— ఫ్రెంచి రాయబారవర్గములోకి ఫ్రెనాలో ఎటాచి అయిన ఆండ్రేగారు పీచీ కార్యపద్ధతులతోడి అసమ్మతి తెలుపుచు రాజీనామా నిచ్చిరి.

చంకింగుపై జపాను బాంబులు

సెచెవాన్ రాష్ట్రంపై విమానదాడి

చంకింగు, జూను 14:— చైనాయుద్ధకాల రాజధాని అయిన చంకింగునగరంలోని చాలా ప్రాంతములపై జపాను విమానములు బాంబులను వెదజల్లినవి. ఇవాళ (శనివారం) మధ్యాహ్నం శత్రువిమానములు సెచెవాన్ రాష్ట్రంపైకి మూడు అలలుగా దాడి వచ్చినవి.

మొదటిజట్టు మిట్టమధ్యాహ్నమయిన తర్వాతనే ఈ రాష్ట్రం చేరినది. ఇక్కడ హెచ్చరిక మ్రోగినది. ఆ విమానములు స్వాంగ్యాన్ పైపుగా వాయువ్యముగా వెళ్లినవి. రెండవజట్టు చంకింగుపై వచ్చి, పడమటి ద్వారంవద్ద, క్రిందినగరంలోని వ్యాపారస్థలములపైన బాంబులు వేసినవి. యాంగ్జీనది ప్రాంతమునకూడ బాంబులు వేయబడినవి.

మూడోజట్టు యాంగ్జీనది ప్రాంతముపైకి వచ్చినది. కాని బాంబులు వేసినట్లు ఇంకా వార్తరాలేదు.

నెలకు 500 బాంబు విమానాలు

నూరుకోట్ల డాలర్లతో విమాన ఫ్యాక్టరీలు కట్టవలెను

వాషింగటను, జూన్ 14:— నెల 1 కి 500 బాంబువిమానాల నిర్మాణమటకు ఫ్యాక్టరీలను కట్టుటమిత్తమై 100 కోట్ల డాలర్లను అమెరికా ప్రభుత్వము ప్రత్యేకించెను. ఈ మొత్తము ఫ్యాక్టరీ ఆవరణముల కప్పుగా నివ్వబడును.

తమాషా — ఖులాసా!

భావసంచారి

"భూషణవికాస శ్రీధర్మ-పురనివాస దుష్టసంహారనరసింహ-దురితదూర" అనే పల్లవి నెవిలోపడని రోజులేదు. మా ప్రక్కయింట్లో తాతగారు తెల్లవారిజామున ఇంకా చీకటి ఉన్నదనగానే లేచికూర్చుండి, గడియారం అలారంగంట కొట్టినట్లుగా నరసింహశతకంలో పద్యాలు పారాయణ సాగించేవాడు. ఆముపలితనంలోకూడా కంఠం కంచుమోగినట్లుగా మోగేది. ఇరుగుపొరుగు ఆడవాళ్లందరికీ ఆయనచదివే నీసాలుకరిగించి నెవిలోపోసినట్లుగా నెవినిపడగానే నిద్ర లేచి పనిపాటులు సాగించేవాళ్లు-పరీక్షరోజులలో పాఠాలు చదువుకోవలసిన విద్యార్థులు తెల్లవారిజామున నిద్రలేచి చదువుకోవలెనంటే తాతగారి నారసింహనాదంతో తప్పకుండా మెలుకువ వచ్చేది. నరసింహశతకంలో ఉన్న మాధుర్యమేమిటోగాని, ఒక్కొక్క చరణం చదువుతూ ఉంటే మనిషినిఎదురుగా నిల్చోబెట్టి చీవాట్లుపెట్టినట్లుండేది.

అన్నింటికన్నా ఎక్కువగా నా మనస్సును ఒక్కవిషయం బాధిస్తూ ఉండేది. సీతారామయ్యగారు—ఆ తాతగారి పేరు సీతారామయ్యగారు — ఊళ్ళో ఉన్నవాళ్ళల్లో మంచి పెద్దఆసామి. ఎట్లాలేదన్నా యాభైయకరాల సుక్షేత్రమైనభూమి కాలువక్రింద మాగాని స్వప్రయోజకత్వంవల్ల సంపాదించారు. ఆ యాభై ఎకరాలూ యాభైవేలు ఖరీదు చేస్తాయి. ఇదిగాక యాభైవేల రొక్కం వడ్డీకి తిరుగుతూ ఉంటుంది. తాకట్టులేకుండా దమ్మిడీ అప్పు ఇవ్వడు. రూపాయి వడ్డీకి లోపం లేదు. తాకట్టు అంటే మీకు తెలిసిన సంగతేగదా. తాకట్టు అంటే పుస్తె కట్టినట్టే. ఎప్పటికయినా తాకట్టు వ్రాయించుకొన్న క్షేత్రం తాకట్టు వ్రాయించుకున్నవాడికే. సీతారామయ్యగారికి యీ రోజున లెక్కచూస్తే "ల" కారం పూర్తిగా ఉంది. ఏమీ లేనివాడిలాగున, ఎప్పుడూ విరక్తిగా ఉంటాడు. జరీ ఉత్తరీయం సరదాకైనా ఆయన బుజంమీద వేసుకొని ఎరగడు. పండగనస్తే పిండివంట లెందుకంటాడు. ఇప్పుడు ఆయనకు అరకైదాటినాయి. ఆరుకోసులు రానుపోను అవలీలగా నడిచివస్తాడు. ఇప్పటికీ పచ్చిశెనగలు కరకర నవులుతాడు. నూరేళ్లో దారం గుచ్చుతాడు. దంతపుష్టి, కంటిచూపు చెక్కుచెదరకుండా ఉన్నాయి. కాళ్ల జోడేగాని కళ్ళజోడు ఎన్నడూ ఎరుగడు. చేతికి కర్రలేకుండా చేమచుట్టూ తిరిగివస్తాడు. ఈరోజుకు కూడా నవనవలాడుతూ లేతపిందులాగుంటాడు. ఇంత పిండిపుష్టి ఆయనకు ఎట్లా కలిగిందా అని అప్పుడప్పుడు నాకు ఆశ్చర్యమౌతూ ఉంటుంది.

నారసింహలేహ్యాంలోకూడా లేని బలం నారసింహోపాసనలో ఉందనే వాడు. "ఈ కాఫీడబోటర్లు, యీచిరుతిళ్లు, ఎందుకురా?" అనేవాడు. "హరించుకోలేని వాడు హల్వాతింటేమాత్రం పహిల్వానుఅవుతాడా? డబ్బాపాలతో పెరిగిన అబ్బాయినురామాయి. మీనాళ్లు మీకు డబ్బాపాలుపోసారు. మీరు జబ్బులపాలైనారు. అచ్చమైన ఆవుపాలు ఆకలితీరా తాగనిదే ఆజానుబాహు లెట్లా అవుతారు? ఎర్రని దంపుడుబియ్యం ఎన్నడైనా తిన్నారా? మల్లెపువ్వులల్లే ఉండే అన్నం తినడంవల్లనే మల్లెపువ్వులలాగు వాడిపోతున్నారు. బస్తీలో బంగాళాకట్టిన ప్రతివాడు బంగళాదుంపల కూర బడాయికోసం తినడమేగాని అందులో ఉన్న బంగారం మేమిటికి? మహాబాగ్య మేమిటి? పెంపలం కూరకంటే ఎక్కువైనదా? కమ్మని తోటకూర పులుసుతో కడుపునిండా తినేవాడికి, కాబేజీలెందుకు దానిసుందర? కాబేజీలు వచ్చిన తర్వాతనే యీకాబేజీలు వచ్చాయి. హాయిగా పెరుగుఅన్నం తినేవాడికి అష్టయిశ్వర్యములూ అందులోనే ఉన్నాయి. పండి బంగారా లుంటేమాత్రం ఉన్నవని చెప్పుకొని ఊరేగుతాడుగాని, నూరుమని తింటాడా? నరసింహశతకంలో చెప్పినట్లుగా, "లక్షాధికారైన లవణాన్నమేగాని, మేల్మి బంగారంబు మెసగబోదు" అని సీతారామయ్యగారి ఉపన్యాసం నరసింహశతక ప్రమాణవాక్యంతో ముగించారు. కాని బంగారం దుంపలు తినే భాగ్యవంతులుకూడా ఉంటారంటారు. తింటే మాత్రం ఒంటబట్టి జీర్ణమయ్యేలోపాం కాదని. మొత్తంమీద సీతారామయ్యగారి మాటలు ఘాటుగా నాకు చెవిలో నాటుకున్నాయి. ఆయన చెప్పిన ఉపదేశం ప్రకారంగా యీమధ్య విసుకకుండా ప్రతిరోజూ తోటకూరపులుసు చేయించి తినడం మొదలుపెట్టాను. ఆయన చెప్పిన మాటల్లో అర్థంలేకపోలేదు. తోటకూరలో ఇనుము ఎక్కువగా ఉందని యీమాగ్య నొక పెద్దమనిషి నాతో అన్నాడు. సీతారామయ్యగారి కునూరడు నరసింహం కూడా, అందులో మంచి ప్రోటీమినులుఉన్నాయిఅన్నాడు. అతను డాక్టరు పరీక్షకు చదువుతూ ఉండడంచేత మనకు తెలియని సంగతే మరింత విషదంగా చెప్పాడనుకున్నాను. ఇప్పుడు మా పెదతిల్లోను, సీతారామయ్యగారి పెరటిలోను ఎక్కడ చూచినా, పెరుపతోటకూరకాడలే స్తంభాలల్లే పెరుగుతున్నాయి.

సీతారామయ్యగారికి మాత్రం యీ మధ్య తోటకూరపిచ్చ మరీ ఎక్కువైంది. ఎవడికి ఏజబ్బు ప్రవేశించినా సరే, "తోటకూర తినుపోతుంది" అంటాడు. ఆయనభార్యకు యీ మధ్య గర్భిణీవల్ల వంట్లో నెత్తురు తక్కువైంది. మనిషికొంచెం అర్భకురాలు. అసలే గుర్భిణీ-అందులో గర్భిణీ అన్నట్లయింది. ప్రత్యేకం ఆకుకూరలతోనే, అందులో ముఖ్యంగా దొడ్లోవున్న తోటకూరతోనే పథ్యం నడిపించాడు. సుఖంగా ప్రసవించింది. పండువంటి కొడుకు పుట్టాడు. సీతారామయ్యగారిది తోటకూరవైద్యం అని చాటుమాటున అందరూ నవ్వుకునేవాళ్లు. నవ్వితే లాభంలేదు నమ్మితే లాభంఉంది అనేవాడు. శరీరానికి సత్తువలేని తిండి తిని, పిండిబొమ్మబాసన పాలిపోయిన తర్వాత నాదగ్గరకొస్తే లాభంలేదు. "తోటకూర కాడల నాడే చెప్పకపోతివిరా నాయనా!" అన్నట్లవుతుంది. కనుక, ఇప్పుడే చెప్పినమాట విని, తోటకూర తినరా" అని పడుచువాళ్ల నందరినీ చీవాట్లుపెట్టేవాడు. ఇంటికి అల్లుడువస్తే, "ఇవేళ అల్లుడికి అమృతతుల్యంగా తోటకూర కాడలకూర రవ్వపులుసు పెట్టి చెయ్యవే" అనేవాడు భార్యతో.

"ఆంధ్రదేశంలో ఆ కృష్ణదేవరాయలవారి కాలంలో, అష్టదిగ్గజాలవంటికవులు వెలసిన ఆకాలంలో, తాతాచార్యులు గారివంటి మహాపండితుడు తోటకూరకాడలకోసం యెంతో మక్కువపడకపోతే, తెనాలిరామలింగయ్యగారు ఆయనకోసం ప్రత్యేకంగా తన దొడ్లో తోటకూరకాడలను పెంచియివ్వడం తటస్థించేదికాదు. తాతాచార్యులుగారితో తగాదా వచ్చేదీ కాదు. దానిసత్తా అటువంటిది. తెనాలిరామలింగయ్య వ్రాసిన పాండురంగ మాహాత్మ్యంలో ప్రతిపద్యం ఏపుగాపెరిగిన తోటకూరకాడవలె సపారంగా ఉంది. పోనీ, నా మాటలో సారంలేకపోవచ్చు. విజయవిలాసం వ్రాసిన చేమకూర వెంకటకవి వ్రాసిన కావ్యం యెట్లా ఉంది చెప్పండి? చేమకూర పాఠకంలో పడిందని పండితులందరూ మెచ్చుకున్నారా లేదా? తెనాలిరామలింగయ్యగారి తోటకూరలో ఆపాటిఘాటి మాటవరసకైనా లేదంటారా? తాతాచార్యులవంటి తిక్కలు తలలూచి మెచ్చారు తెనాలిరామలింగని కృషికి. అటువంటి మహాకవులు ఆ రోజుల్లో వ్యవసాయము చేతకానివారా? "పల్కవుల్ హాలికులైన నేమి గహనాంతర సీమల కందమూలగౌద్దాలికులైనసేమి నిజదారసుతోదర పోషణార్థమై?" పోతన్న గారి నాగలి ఎట్లా నడిచిందో ఘంటంకూడా అట్లాగే నడిచింది. మహాకావ్యాలు వ్రాసిన వాల్మీకివంటి మహాఋషులుకూడా ఆకులలములు తినేవారు. ఆకుకూరలే ఎక్కువగా తినేవారు. కనుక ఎన్నిపిండివంటలు తిన్నా తోటకూరతో సాటిరాదు" అని అల్లుడికి హితోపన్యాసంచేసి తోటకూరమాహాత్మ్యం బోధించి భోజనానికి లేవండి, మడికట్టుకోండి అనేవాడు.

పండితులకు తోటకూరయందు ఉండే మక్కువ ఆయనవర్ణించి చెప్పకపూర్వమే ఆయనకుమారుడైన నరసింహానికి అదికరకే తెలిసింది. నరసింహం హైస్కూలులో చదువుతూ ఉన్నప్పుడు వాళ్ళ తెలుగుమేష్టరుగారు వీడికి మార్కులు పుష్కలంగా వేసేవారుకారు. అసలుకారణం ఏమిటంటే వాడి తెలుగుపదస్తూతి కేవలం తురకలిపిలాగుండేది. ఆబ్రహ్మవ్రాత ఆబ్రాహ్మడికి అర్థం కాక, మండిపడేవాడు. ఎన్నడూ సరిగా మార్కులు ఇవ్వని యీచండామార్కులు మా నరసింహం వలలోపడ్డాడు. తెలుగు మాష్టరుగారికి తోటకూర కాడలంటే చాలా యిష్టం అని క్లాసులో పుకారుపుట్టింది. ఈసంగతి నరసింహం గ్రహించి తెలుగులో పరీక్షఅయిన మరునాడు, మంచివి పదితోటకూరకాడలు డాబ్లోవి ఇంట్లోవాళ్లకు తెలియకుండా పెల్లగించి తెల్లవారి జామున తెలుగు మాష్టరుగారింటికి వెళ్లి సమర్పించుకున్నాడు. ఆ కానుకదానంతో నరసింహానికి దశ యిత్తుకుంది. తోటకూరకాడ ఒకటింటికి అయిదు మార్కుల చొప్పున 10 కాడలకు యాభై మార్కులువచ్చాయి - మాటికి యాభైవస్తే వాడికి కోటికి పడగెత్తినట్లయింది. అప్పటినుంచీ నరసింహానికి తెలుగు సాహిత్యంమీద గౌరవం కంటె తోటకూరకాడలమీద ఎక్కువ గౌరవం ఏర్పడింది. ఆవిద్యార్థి దశలోనే దానిలో ఉన్న ధాతుపుష్టి గ్రహించాడు. అది సరస్వతీ ఆసుతో సమానంగా పనిచేసి అతని విద్యాభివృద్ధికి తోడ్పడింది.

ఇప్పుడు డాక్టరు పరీక్ష చదవడం మొదలుపెట్టిన తర్వాత దానిలో ప్లాటమీనులు ఉన్నాయి అన్నాడు. అతను డాక్టరు పరీక్షకు చదువుతూ ఉండడంచేత మనకు తెలియని సంగతే మరింత విషదంగా చెప్పాడనుకున్నాను. ఇప్పుడు మా పెదతిల్లోను, సీతారామయ్యగారి పెరటిలోను ఎక్కడ చూచినా, పెరుపతోటకూరకాడలే స్తంభాలల్లే పెరుగుతున్నాయి.

(5 వ పేజీ చూడుడు)



గ్రీష్మము

(౫)

దొడ్లేటి వెంకటకృష్ణయ్య

కృష్ణవైశాఖానిలమ్ముల కోకిలాంగన సొమ్మసిల్లెను
ఆమ్రతరుశాఖాగ్రదళములు అరుచిచెందినవి.

గ్రీష్మమరుదెంచెడు సటంచును కూయసాగెను ద్విజకులమ్ములు
ఆగతమ్మగు విషమదశకివి, స్వాగతములయ్యె.

జలములింకె జలాశయమ్ముల కలతనొందెను జీవరాసులు
జలచరమ్ములు ప్రాణములకై సంచలించినవి.

మింటినడుమ ప్రచండతేజము నిండువేసవి నిర్జలమ్మగు
తప్తభూమిని వటకుజమ్ములె ఆశ్రయములయ్యె.

చరమయజ్ఞాలయ వినిర్గత జ్వాలికాధూమముల తెరగున
ఉష్ణవాయువు పాంసుసటలము ఉబ్బటిల్లినవి.

గహనదుర్గమ నదనదీజల కాంక్ష గూళ్లనువీడి పక్షులు
వీచు పడమటి గాడుపునబడి ప్రాణముల వదలె.

పరహితార్థము జీవనమ్ముల నిలుపుఘనులవిధిన్ సరస్సుల
జీవనమ్ములు జీవితములకు జీవనములయ్యె.

హరితశాద్వలసస్యవర్ధనకాల మరిగెను క్షేత్రజాలము
అవమతిని సజ్జనునిహృదివలె బీటవాగినది.

రోహిణిని రవిజేరువేళల జేహుధారుల తాపబాధలు
వాయుసంహతవహ్నిశిఖవలె ప్రజ్వరిల్లినవి.

పైన సుందరమైనతారలు క్రింద నిప్పులుచెరుగు నాయువు
లేనెబూసిన యట్టి కత్తికి ఇది నిదర్శనము.

ప్రళయమునవలె అబ్జమిత్రుడు ఉగ్రతేజము గ్రుమ్మరించెను
పొడమె మృగతృష్ణికలు జనులకు ఆశకల్పించి.

కాలవైరుధ్యమున దుర్జనవినతుడై మోచననిరీక్షా
బద్ధసాధువురీతి లోకము ముగ్ధమైయుండె.

(భాషాచ్ఛందస్సు ననుసరించి)

గల్పిక:

సంతోషం సగం బలుపు

రావు

కామేశ్వర్రావు తన కోపం తపించి పోతున్నాడని సీతకు తెలుసును. ప్రేమికులు తల్లిదండ్రులు మనుషులు కనక ఆలను తన కోపంపడేబాధ ఆమూలాగ్రం అర్థంచేసుకుని ఆనందిస్తూఉంది సీత. తనని పెళ్లాడమని అడిగిన మరుక్షణం ఒప్పుకుందామనే ఆమెఅభిప్రాయం. అతను ధనికుడైతే, అందగాడైతే, విద్యాధికుడైతే కావచ్చు. సీత అతన్ని అందుకుప్రేమించలేదు. ఆమె అతని నాజూకు చూసి ప్రేమించింది. అంతనాజూకు ఆడవారిలోకూడా ఎరగదు సీత.

ఆఖరుకు తెగబడ్డాడు కామేశ్వర్రావు. "సీతా, నువు నన్ను ప్రేమించకపోతే ఆత్మహత్య చేసుకుంటాను. ఈ ముళ్లమీద బతకలేను, ఏదో ఒకటిచెప్పెయ్యి—నన్ను పెళ్లాడవా, ఏమయ్యయినా చూసుకో—"

సీత అతనికోసం కెయ్యి అడ్డంపెట్టింది. ఇద్దరివివాహమూ సుకృతులు కాగానే - అంటే ఇంకా కాలుసుకోల్లకు—జరిగేటట్టు స్థిరపడ్డది. కామేశ్వర్రావుకంటె అదృష్టవంతుడు ప్రపంచంలో లేడు.

పరీక్ష లింకోనెల ఉన్నదనగా కామేశ్వర్రావు స్నేహితులు కాబోయిమీదికెక్కించి గతే మూడుమాసాలలోను అతను వెలకు పదిపాములచొప్పున పెరిగినట్టు కాగితంమీద వెనకటూ అక్కడ్లేకుండా అంచనాకట్టారు.

నూటఎనభైపాముల మొనుడు తనకక్కర్లేదని సీత కామేశ్వర్రావుకు ఖచ్చితంగా చెప్పటమే కాక ఒకగూటిఇరజ్జు పాటి వాళ్ళిద్దరినీ పెళ్లిచేసేసుకుంది.

ఒకనెలక్రిందట కామేశ్వర్రావు సన్నగా, బలంగా, నాజూకుగా, తనులుగా తేయరాయినాడు మళ్లీ

మీకు తెలుసునా?

లిత్వానియా దేశములో నున్న 'ఎలిసా గొఆస్' అను నతనికి గొప్ప జ్ఞాపకశక్తి గలదు. ఒకమారు చదివిన పుస్తకమును, జీవితములో నెన్నటికిని మరువడు. ఇతను 2500 గ్రంథములను ఒప్పజెప్పగలడట.

ఒకగ్రామము బంగారమును రెండుమైళ్ల పొడుగునరకూ సాగగొట్టవచ్చును.

ప్రపంచములో నింతవరకును దొరకిన గొప్ప బంగారపు ముద్ద 2520 ఔన్సులబరువుకలదని. ఇది 1869 సం॥లో ఆస్ట్రేలియాలోని ఒక గనిలో దొరికినది. దీనిని 'వెల్కమ్ స్ట్రేంజర్' అని పిలుస్తారు.

ప్రపంచములోని వజ్రములలోకెల్ల గొప్పది. "కల్లినన్" లేక అఫ్రికాదేశపు నక్షత్రము" అని పిలువబడునది. ఇది 1905 సం॥ జనవరి 25 తేది దక్షిణాఫ్రికాలోని ప్రెటోరియాలోదట్టన్న. దీనియందు ప్రపంచపు నగలలో దొరికినది. దీని బరువు 1063½ కారట్లు లేక 1/3 పౌను.

పింగళి పరశురామయ్య

'తెలుగుతల్లి' వ్యాసావళి

ఉష్ణగుండము

శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి

భావప్రతిష్ఠచే భారవహములైన బంగారు విగ్రహములను ఆత్మహృదయములం దిడికొని అల్లన ఉత్సవములో చలించు విమానములవలె, రంగారు భావమూర్తులను అంతరంగములలో ప్రతిష్ఠించుకొని మెల్లగ మా శరీరములు ఆలయమునుండి తరలినవి. దేహములు చితులపై చిట్టి బూడిదయై గోదావరిలో కలసినను, ఈ భావమూర్తులు అమృతకలశములవలె అమరత్వముతో జలయును. కలములను చేబట్టగల కరములు నిలిచినంతకాలము, వీనిని నిమిత్తములు చేసికొని ఈ భావవిగ్రహములు కావ్యమందిరములందు అనంతప్రతిష్ఠనందును. కరములును, కలములును చిలియందు సహగమనము చేసిన యనంతరములోగల మూర్తులు తరువాతి జీవితములందు పయనించుచు క్రమ పరిణతియందు అమరపూజనందును, హృదయమందు భావమూర్తులను సృష్టించుదృశ్యములును, సన్నివేశములును ఎట్టిప్రభావము గలవియో ఊహింపుడు.

మెల్లగ మేము తీరమున చేరితిమి. మాకై మా నావికులు (మేముపంచవటి నుండి మరలి వచ్చువరకు) భద్రాచలమున వేచి యున్నారు. పడవకు పరిసరమున ఇసుకతిప్పపై రాత్రి గడప నిశ్చయించినాము. ఒకప్పుడు సరయూతీరమున రామనవమి నాటి నిశీథమున ఇట్లే విడిసి యుంటిని. అచటియిసుక ఏలనో వెండిపొడివలెనున్నది. ప్రతిరేణువులో రామనామము అంకితమైయున్నది. ఆహా! అద్వైత సిద్ధాంత మెంతఅద్భుతమైనదో! జగతియందలి ప్రతిప్రాణియందును సత్యణువునందును జగదీశు నది విలోకించుచుండును. ఈసిద్ధాంతము భారతీయులలో పల్వురహృదయములందు అంతర్భూతమయి యుండుటచే పామరులు సయితము తాము విలోకించు ప్రతిదృశ్యమునందును భగవంతు నవలోకించి, దివ్యానుభూతి నందుచుందురు. భారత జీవితమున అంతర్వాహినివలె ప్రవించు ఈతాత్త్వికభావ పూరమును కనజాలక "వీరు రాళ్ళకు మ్రొక్కుదురు, స్తంభములకు సాగిలపడుదురు" అని పాశ్చాత్య విద్యాధికులు చవుక విమర్శనలను సాగించుచుందురు.

భారతభావమహత్త్వముకతన రాళ్ళనుండియును, స్తంభములనుండియును అద్భుత సృష్టినెఱలెనని వీరు విస్మృతించియుందురు. భావస్పర్శకతన శిలనుండి సౌందర్యతిలకయుద్భవించినదని, స్తంభమునుండి దేవదేవుండు విజృంభించెనని వీరు మరచియుందురు. ఈశ్వరగర్భితము కాని వస్తువుగాని, సృష్టిసుహృత్వమును వ్యక్తీకరింపని పదార్థముగాని విశ్వమందు లేదని హిందూసంస్కృతి ఋజువొనరించిన దని వీరెరింగియుండరు. "వీరు మీసములతో నొప్పు పసిబిడ్డలని నాకు నిత్యకానందస్వామి. ఈవిద్యాధికుల బృందమే నేడు ప్రపంచమును కలుషభరిత మొనరించుచున్నది. ఈకలుషమును మాపుచేసి జగతియందు సచ్చిదానందములను నెలకొలుపగలవాడు భారతదేశమున నిరుపేదయైయున్న పామరుడేసుమీ! ప్రపంచ నుతచరిత్రలను పరిశీలింపుడు, మత్ప్రవక్తలందరును ఇట్టివారే యని మీరెరుగగలరు. సర్వతజగదీశుని విలోకించునాతడే, ఎల్లకాలందు సచ్చిదానందములు వెలయుచున్నవని యెరిగి వానిలో కలహంసయై ఈదులాడునాతడే ప్రపంచపున రుద్గరణమును గావింప సమర్థుడనియు ఇట్టివాడు అద్వైత సిద్ధాంతమహత్త్వమును అంతరంగికముగ జీర్ణించుకొనిన భారతీయుడనియు తెలుపుట నాయాశయము.

సరయూ తీరమందలి వాలుకాస్తూపములందలి అణువులవలె గోదావరి కూలమందలి వైకతరేణువులును రామనామాంకితములై భవ్య భావపురములై యున్నవి. ఒక్కొక్క అణువు ఒక్కొక్క దేవమందిర మని ఋజువుచేయుట ఏ భారతీయునకును కష్టము కాదు.

మావలె నాడుయాత్రికులందరును తీరమందలి ఇసుకనేలనే ఆశ్రయించిరి. పర్వతగర్భము నుండి ఉబికి కడువడిగ పుడమిపై పడు జలధారవలె, హృదయ నిర్భరితమునుండి భక్తిపూరము నెలరుచుండ ఆకలిదప్పులు గాని నిద్దురగాని అంకిలియై నిలువగలవా? అనేకులు నాడుపవాసము చేసిరి. నాటి నిశీథమున గోదావరీ తీరమును వారు భజనరవంగము జేసికొనిరి. అయోధ్యయందలి అష్ట సహస్రరామమందిరములనుండి రాను నవమినాటి రాత్రి సజలు సంయుక్తసంకీర్తనము సరయూపున దాటి సర్వదిక్కులందు ఎట్లు ప్రతిధ్వనించునో, గోదావరీ తీరమున నాటి రేయి బుట్టిన ఉద్వేగభరితమైన భజనరవముకూడ నట్లే బ్రహ్మాండమున ముకరిలై మైసది. మంజుళశాస్త్రి పుష్పదంతులు నృత్యగీతములందు పాల్గొనిరి. నేటివలె యుద్ధమునందుగాక నాటివలె జగతియందలి ప్రజలందరును సంయుక్త భజనమున పాల్గొనుచో, పుడమి యంతయును దేవమందిరమువలె నుండునుగదా!

పేకవజామున మా నావికులు లేచి పయనమును సాగింతుమనిరి. "జయ రామచంద్ర" యనుచు మేము మాపడవ నెక్కితిమి. మఱునాడు ఉష్ణగుండముకడ నావ యాగినది.

వెల్లువకు కొంతదూరమున ఇసుకనేలలో ఈ-గుండ మొక లోతునూతివలె నున్నది. స్రవంతి సలిలసంధరితమై యున్నపుడు, ఇది మునింగియేయుండును. వేడవియందిది స్పష్టముగా గోచరించును. ఇందలి నీరు మిసలవేడిగా నుండును. కొంతజలము తోడి, దానికి గోదావరిసలిలమును జేర్చి తొలిపి, యాత్రికులు స్నానమొనరించుచుందురు. "సీతమ్మ తల్లి ఇచ్చట నీరు కాచుకొని స్నానము చేస్తూ ఉండేది" అని వారు చెప్పుకొనుచుందురు. పురాణకథను పురస్కరించుకొని, వారి భావనవిశ్వాసములు సహస్రముఖముల జనుచుండును. మేము స్నానమును గుండము కడ ముగించితిమి.

ఇట్టియుష్ణగుండమును మాచుట నాకిది తొలిపర్యాయము కాదు. ఆర్యావర్తమున మాంఘీరుకు ఏడుమైళ్లదూరమున 'సీతాకుండు' అను యాత్రాస్థలము కలదు. సలసలక్రాగు నీటితోనిండిన చిన్న చెరువొకటి అందు కలదు. అందెవ్వరును పడకుండుటకై ఎత్తయిన ఇనుపకమ్ములు దానిచుట్టు దడివలె కట్టబడినవి. మూతిలోని నీరు తోడి, చెంబులతో కమ్ములసందుల నుండి తీయబడిన వేడి నీటినిచేర్చి యాత్రికులు స్నానము లొనరించుదురు. సీతాకుండమునకు సమీపమున దాశరథుల పేళ్లతో నొప్పు నాలుగు తటాకములు కలవు. వీనియందలిజలము స్వచ్ఛమైనదనుటతప్పు. ఈ చెరువులపై పచ్చనిరంగు తోచుచుండును, ఏటేట నీ ప్రదేశమున గొప్ప తీర్థము జరుగును. "సీత ఇచట అగ్ని ప్రవేశము చేసినది. అనంతర మిచట ఉష్ణోదక ముదయించినది" అని హిందూస్థానీ పండాలు చెప్పుచుందురు. సీత అగ్నిప్రవేశ మొనరించినది లంకలో గాని అందుగాదు. స్వార్థపరులైన పండాలు సృష్టించు విడ్డూరపు కథలెన్నో ని కలవు. వీరి కథలు నిక్కములని పలువురు భక్తులు విశ్వసించుచుందురు.

ఈకథ లెట్టివైనను భారత జీవితమందలి కొండొక ప్రధానభావమును ఈ గుండముల యభిభేయములు సూచించును. ఉష్ణగుండ మొకటి ఉత్తర హిందూస్థానమందును, మరియొకటి దక్షిణ హిందూస్థానమందును గలవని యంటిని. గంధకాది జ్వలత్ పదార్థములున్నచోటులందు నీతి యుష్ణోదకము ప్రపంచమున పెక్కు తావులందు గలదు. కాని పురాణప్రశస్తివంది లో కారాగ్ధ్యయైన ఒక సీమంతిని పవిత్రనామముతో ఇట్టి తావులు భారతదేశమందే వరలుచున్నవి. సామాన్యాంశములను కూడ తమ దృష్టితో, ఆధ్యాత్మికదృష్టితో మాచుట భారతీయుల యలవాటు. కావునే, నివేదితా సోదరి నయాగరా జలపాతములు అమెరికాయందు గాక భారతదేశమున గోచరించియుండిన యెడల, అచట నెన్నెన్ని గుడులును, గోపురములును స్నానఘట్టములును ఉద్భవించెడివి." అని వచించినది. పెక్కు భావము మాట్లాడువారు భారతసీమయందుగలరని యు, అనటజాతీయత్వము హుళక్కి యనియు పల్వురు పాశ్చాత్యులనుచుందురు. భావములు బహుళములైనను, భూమి విస్తీర్ణమైనదయ్యు భారతసీమయందలి ప్రత్యణువునందును ఏకైకభావము తొలుకాడుచున్నది. అయోధ్యకును, భద్రగిరికిని గల పోలిక లెవ్విధమో తెలిపియుండిని. సీతారాముల నామము ఆర్యావర్తమందును, దక్షిణాపథమందును ఏకైకభక్తిభావముతో ఉచ్చరింపబడుచుండును. మందిరములే కాక గిరులను, తటాకములును వారిపేళ్లతో పరసుచుండును. జాతీయత్వమువలచు ప్రధాన భావైక్యత ప్రధానమతవిశ్వాసము, ప్రధాన సారస్వతాశయము, ప్రధానజీవితాదర్శము భారతభూమియందుగాక మరెందు వలయుచున్నవని నేనుప్రశ్నింతును. భారత వైజ్ఞానిక చరిత్రను అని మేమలోచనముల తో మాచువా నీభావైక్యతను గురుతింపగలరు. "పాకిస్థానము" బోలు ప్రత్యేక ద్రవిడస్థానము మనసీమలో తలపూపలేదనియు, భావికాలమున గోచరింపజాలదనియు విజ్ఞానదృష్టిగలవారును, విమర్శకదృష్టితో భారతభూమియందు మసలినవారును గ్రహింపజాలుదురు.

మానావ ఉష్ణగుండమును దాటిపోయినంతనే కివ్వలను, అవ్వలను తోరులవలె కొనడలు నిలిచియున్నవి. కవలలవలె సమాంతరులై నిలిచిన రెండుగుట్టలమధ్య "అవాలి సుగ్రీవు"లని నావికులనిరి. యాత్రిక

(5 వ కాలం చూడుడు)

గిల్టు లెప్పుకొనుచుందురని వారనిరి. వాలి సుగ్రీవులబోలు కొండనైదోడులవి యనుట నిక్కమే? ప్రకృతి దృశ్యములందు పురాణపాత్రములనుగాంచి, రాళ్లయందును రప్పలందును వైజ్ఞానికాంశములను మాచుట భారతీయుల యభ్యాసము. ఎట్లో భారతపాంతీవాసన నెరిసిన షేక్స్పియరు "...Tongues in trees books in the running brooks, Sermons in stones and in everything (As you Likeit, Act II, Scene 1)

అని వచించియుండెను.

మా తరువాతిఘట్టము శ్రీరామగిరి. ఈ తావున గోదావరికి కొంతదూరమున (ఎత్తయిన గట్టుపై) దేవాలయము కలదు. ఇందు సీతారామలక్ష్మణుల విగ్రహములు కలవు పంచవటి భద్రాచలములవెనుక ఈప్రాంతములందు ప్రశస్తినందిన క్షేత్రమిది. ఇచటి రాముడు భోగరాముడనియు, భద్రాచలమందలి రాముడు యోగరాముడనియు, పంచవటియందలిరాముడు శోకరాముడనియు యాత్రికులకు పండాపురోహితులు చెప్పుచుందురు. మునియై, దండకారణ్యమున మసలిన రామచంద్రుడు భోగరాము డాయె నని ఎవరు విశ్వసింతురు?

పాలకులను శ్రీరామగిరియందు, నిలిపియుంచుట కిచ్ఛగింపను. కడువడిగ వారిని ముంపటికి కొనిపోవుట నా యాశయము. భగవతిని, భగవంతుని సేవించుచు శ్రీరామగిరియం దొక్కదినము మిత్రులతో వసించితిని. కోయగూడేములను, పొలములను చూచుటకై ఇంగుండి కాల్నడకను మేము కొనసరము బోతిమి. అనిరములో ఎరుపరులు శబరీనదిని, పదపడి పాషికొండలను మానసనేత్రములప్రోల జూడగలరు.

(5 వ కాలం చూడుడు)

ఈవారపు శుభాశుభాలు

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులుగారు

జూన్ 16-వ తేదీ మొదలు జూన్ 22-వ తేదీవరకు వారఫలితాలు

(ఫలితములను జన్మలగ్న, (చంద్ర) గోచార లగ్నముల ననుసరించి గ్రహింపనగును. మహాదశ విదశల ననుసరించి మారనగును గాన ప్రమాణములుగ నెంచరాదు.)

ధరలు

ప్రత్తి, పట్టు, ఉన్ని

ప్రత్తిధర 18, 21 తేదులలో కొంచెము ఎక్కువగను 20, 22 లలో తక్కువగను ముగింపు ధరలు ఉండవచ్చును. కాని 16 నుండి క్రమిణా ధర తగ్గుదలయగును. పట్టు 18 నుండి క్రమిణా హెచ్చును. ఉన్ని నిలచియుండును.

బంగారు

సుమారు తులమునకు 0-2-0 లు వరకు తగ్గవచ్చును.

వెండి

16, 22 తేదులలో ముగింపుధర కొంచెము హెచ్చును. 19 తేదీ తగ్గును ఇతర తేదులలో నిలుకడగను యుండును.

ఇనుము

16, 21 తేదులలో ధర హెచ్చును. పట్టాలు, ముడిసరుకు క్రయవిక్రయములు హెచ్చుగా యుండును.

వాటాలు-ఋణపత్రములు

వాటము ప్రారంభములోకన్న వారాంతములో ప్రత్తి, ధాన్యము, కలపవాటాలు చెలామణి తగ్గును. టీ, రబ్బరు, ఇనుము వాటాలు చెలామణి నిలచియుండును.

ధాన్యములు

గోధుమలు, వడ్లు మందముగాయుండును. పేరుశనగపప్పు ధర హెచ్చునట్లు కాన్పించును. పెల్లము, నువ్వులు కొబ్బరి కొంచెము ధర హెచ్చవచ్చును.

సుముహూర్తములు

19 వ తేది ఉదయం 5 గంటలకు ప్రయాణ, డోలారోహణ నూతన వ్యాపారారంభాలకు శుభం.

లగ్నఫలములు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం) ఈ వారంలో అంతా ముఖ్యంగా 17-20 తేదుల్లో ముఖ్యకార్యముల పరిష్కారానికి, నూతన యత్నారంభానికి మిగుల అనుకూలం. ప్రయాణం లాభదాయకంగా యుంటుంది. ఉద్యోగ వ్యాపారాలు సంతోషంగా నెరపెర్చుకుంటారు. కాని బుద్ధికి, శరీరానికి శ్రమకలుగకుండా చూచుకోండి. మీశక్తి యున్నంతవరకు ఇతరులకు మేలు చేయడంలో ఆనందీయరు. 21-22 తేదుల్లో కర్చు ఎక్కువగా యుంటుంది.

వృషభం

(కృత్తిక 2-3-4 పాదాలు. రోహిణి. మృగశిర 1-2 పాదాలు) 17 వ తేదీ దాకా మీ అంచనాకు అడ్డు ఉండదు. మీబుద్ధి నైపుణ్యంతో నేమి, ఇతరులకు మీయందుగల అభిమానంవల్ల నేమి, ఉద్యోగ వ్యవహార వ్యాపారాల్లో నిరాఘాటంగా జయప్రదంగా జరుపుకుంటారు. 18 నుండిమాత్రం జాగ్రత్తగా యుండడం అవసరంకావచ్చు. అహంకారంతో ప్రవర్తిస్తే మాత్రం దెబ్బతింటారు. 18-20-21 తేదుల్లో మాత్రం నూతన యత్నం ఉమ్మడి వ్యవహార పరిష్కారం వద్దు.

వృశ్చికం

(విశాఖ 4 పాదం అనురాధ జ్యేష్ఠ)

మీ పూర్వపరిస్థితులను బట్టి ధైర్యంతో ముందుకు పోవడానికి జంకుతున్నారు. కాని పరవాలేదు. క్రిందటివారం కన్న 20, 21 తేదులనుండి పరిస్థితులు చాలా అనుకూలంగా మారుతై కాని త్వరపడి పెద్దపెట్టుబడులతో వ్యాపారాలు సాగించవద్దు. మీ ఆరోగ్యం, భార్య ఆరోగ్యం వృద్ధికరంగా యుంటుంది. సాధువుల ఆశీర్వాదం కలుగుతుంది. సకాలంలో సహాయం వచ్చితీరుతుంది.

ధనుస్సు

(మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 పాదం) 17, 18 తేదుల్లో మాత్రం, తల్లికి గాని మేనమామలకు గాని ఆరోగ్యం బాగాలేదని జాబులురావచ్చు. మీ బిడ్డల ఆరోగ్యం అంత బాగాయుండదు. ప్రయత్నములను చురుకుగా జరుపలేరు. మనస్సులిచ్చి స్నేహితులతో కూడా మాటలాడరు. మనశ్శాంతి, సౌఖ్యం కొరతపడవచ్చు. ఆదాయమునకు మించిన కర్చు కలుగడంచాత చెలామణికి ఆలస్యం అవుతుంది. మిత్రులవల్ల కొంత తొందర కలుగవచ్చు.

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2 పాదాలు) 16, 20, 21, 22 తేదులు నూతన యత్నాలకు, కుటుంబ వ్యవహార పరిష్కారాలకు మిగుల అనుకూలం 21, 22 తేదులు మీ తమ్ములకు ఆరోగ్యకరం కాదు. ఈ వారంలో మీ వ్యాపార ఉద్యోగాలను మహా ధైర్యంతో పౌరుషంతో సాగిస్తారు. కాని జాగర్తకలిగి యుండకపోతే చెలామణికి కష్టం వస్తుంది. రాజకీయ పరిస్థితుల్లో మెలకువగా సంచరించడం మిగుల అవసరం.

కుంభం

(ధనిష్ఠ 3, 4 పాదాలు శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈవారంలో ముఖ్యంగా 18 తేదిదాకా ఎక్కువ చెలామణిజరుగనందున చిక్కుల్లో పడతారు. మీమాటల చమత్కృతికి ఎవరూ లోబడరు. కాని ధైర్యంగా, ఓర్పుతో యుంటే 19 నుండి మీపరిస్థితులు చాలావరకు చక్కబడుతై. 22 మాత్రం తల్లికి ఆమెపై పువారికి ఆరోగ్యంకాదు. అనుకున్న ప్రయాణంనిలచిపోతుంది. 20, 21 తేదుల్లో మంచివారి సహాయం కలుగుతుంది.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం ఉత్తరాభాద్ర రేవతి)

మీరు మీశక్తికి మించి వ్యవహారాలు సాగిస్తే ఈవారంలో తప్పక దెబ్బతగులుతుంది మీమనఃపాటవం శరీరారోగ్యంకూడా అంత తృప్తికరంగా యుండవు. మాటల్లో జాగ్రత్త అవసరం. మీకు మీపొరుగువారికి లేనిపోని భేదాభిప్రాయాలు కలుగవచ్చు. చిన్నప్రయాణం మీకు సంతోషం కలిగించవచ్చు. విద్యార్థులకు మాత్రం చాలా సంతోషకరంగా యుంటుంది. ఉద్యోగ వ్యాపారాలలో ఒత్తిడితగ్గుంది. 16, 17, 18, 20 తేదుల్లో ఖర్చు ఎక్కువగా యుంటుంది.

మిథునం

(మృగశిర 3.4 పాదాలు ఆరుద్ర పునర్వసు 1.2 3 పాదాలు)

ఈ వారంలో 20.21 తేదుల్లోతప్ప క్రిందటివారముకన్న మేలుగాయుంటుంది. 17, 18,22 తేదుల్లో ఆటల్లో పాటల్లో పాల్గొనడం కలుగవచ్చు. 19.20 తేదుల్లోగా పొరబాటున తప్పు చేయడానికి ఇతరులు మిమ్ము తప్పుదారిన లాగడానికి మిగుల వీలుంది. కాని డబ్బు చెలామణిలో కాని మాట చెల్లుబడిలో కాని లోటుండదు. భార్యకు ఆరోగ్యం బాగా యుంటుంది. ప్రయాణం సాగదు.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం పుష్యమి ఆశ్లేష)

వ్యాపార, ఉద్యోగ, కుటుంబపరిస్థితులు కొంత చిక్కుగాయున్నా 18 నుండి విరామం, విశ్రాంతి కలుగుతుంది. మీ ఆర్థిక పరిస్థితులలో మెల్లగా అనుకూలత వాతావరణం ఏర్పడవచ్చు. మీస్థైర్యయిన్యాయాన్యాయ విచక్షణ ఇతరులను ఎక్కువగా ఆకర్షిస్తై చిన్నపెట్టుబడులతోకూడిన వ్యాపారాదుల్లో పాల్గొనవచ్చు. సకాలంలో కావలసినవారి సహాయం వచ్చితీరుతుంది.

సింహం

(మఘ పుబ్బ ఉత్తర 1 పాదం)

మీ ఆర్థిక పరిస్థితులు చక్కచేసికోడానికి, కుటుంబ విషయాలు సర్దుబాటు చేసికోడానికి వీలుంది. మీకు జరుగబోవు కష్టసుఖాలు అప్పుడప్పుడు మీకు గోచరం అవుతూయుంటవి. వాటినిమాత్రం నిర్లక్ష్యం చేయకండి.17 18 తేదుల్లో విద్యార్థులకు అనుకూలంకాదు ఈవారంలో అంతా భార్యకు ఆరోగ్యకరంకాదు. 16-18-21 తేదుల్లో నూతనయత్నానికి అనుకూలం.

కన్య

(ఉత్తర 2 3. 4. పాదాలు. హస్త. చిత్త 1. 2 పాదాలు)

17-19-22 తేదుల్లో మీరు పట్టినపని బంగారం అవుతుంది. కాని మీశక్తివల్ల అని అనుకోవడంతప్ప. సహాయం పొందినవారితో నిర్లక్ష్యంగా ప్రవర్తించడం మంచిదికాదు. ఈవారంలో అంతా మీ ఆర్థికపరిస్థితులలో అనుకూలపరిస్థితులు ఏర్పడడానికి వీలుంది మనస్సుకు ఉల్లాసంకలిగించేపనుల్లో ప్రవేశం ఉంటుంది. 20, 21 లలో ప్రయాణం మాత్రంవద్దు.

తుల

(చిత్త 3. 4 పాదాలు స్వాతి విశాఖ 1. 2. 3 పాదాలు)

ఈవారంలో అంతా ముఖ్యంగా 17, 21 తేదుల్లో మీయత్నకార్యాలన్ని మీకు అనుకూలంగా నెరవేరుతై. మీకు ప్రయాణం అవసరంకలుగవచ్చు. అట్లుకలిగితే శరీరమనఃపరిస్థితులకు మేలు. ఆరోగ్యం వృద్ధికావడానికి, నూతనప్రకృతిలో ఆనందంగా సంచరించడానికి వీలుకలుగుతుంది. ఆర్థికపరిస్థితులు మాత్రం అనుకున్నంతబాగా యుండక పోవచ్చు. 17.18-19 తేదులలో కర్చు అధికంగాయుండడం, సంభవర్తమానాలు రావడం యుంటుంది.

చెంచెత

శిష్ట్లా వేంకటేశ్వర్లు బి. ఎ.

(గత ఆదివారం తరువాయి)

మీవారు చూచిన చెంచిత
మేలనియందురే చెంచిత!
ముందువెన్కల జూడు చెంచిత!
మోసమ్ముపచ్చునే చెంచిత!
మోమోట వెట్టకే చెంచిత!
చెంచుకన్నెను నేను చేపట్టవచ్చు,
తప్పేమి నాయందు తగిలేదిలేదు,
ఓలిపెట్టగలేదు, ఒరులెందు నాకు
పరులగాంచి నేను మరులందలేదు,
నీమాయనేమందు నీదాననైతి.
పరుడను నేగాను చెంచిత
నాకు పరులులేరు చెంచిత
మాయకుడగాను చెంచిత
నా యమ్మగాజూడు చెంచిత!
నాదేమి దోసమ్ము చెంచిత!
పరుడవు నీవని భావమ్ము లేదు
నావాడవనియేమొ నాకు నమ్మకము
ఎందులకిట్లుండె చెరుగంగలేను
పూర్వంపుజన్మాల పొడగట్టునోజాడ!
పొంగిపొంగి మనసు పొర్లేనుకృష్ణ!
చాలింపు చాలింపు చెంచిత!
జాలియేమోగల్గె చెంచిత!
మంత్రాలచే నన్ను చెంచిత!
మాయసేతువొ యేమొ చెంచిత!
మాయమ్మ దినులందు చెంచిత!
ఆకలిదప్పులు అంతరించేను
నిన్జూడ నాకెంతొ నిండిపొయ్యేను,
కరుణించి నన్జూడు కరగిపొయ్యేను,
మనసెల్ల నీయందు మాయమయ్యేను,
జాలిజెందకయున్న రాలిపొయ్యేను,
కన్నుల నలుపేమి చెంచిత
కాటుకలేదాయె చెంచిత
చూపుదూపందున చెంచిత
తూపులనేయకే చెంచిత!
తొందరలేలనే చెంచితా!
నిముసమ్ము యుగమాయె నేనేమినేతు
నాయందుదయయుంచి నన్నేలుకొమ్ము
నీదాన! నీదాన! నేతాళజాల
చెంచులురాకుండ చేబట్టుకొనుము
పోదామురావోయి పొదరిండ్లలోకి!
నీలంపు నీమేను చెంచిత
నిగనిగ లాడేను చెంచిత
అందమ్ము నీయందు చెంచిత
ఆటలాడుచుండె చెంచిత!
పాటపాడుచుండె చెంచిత!
మాటలచే నన్ను మాయచేయుకు,
కులుకులచే నన్ను కూలనేయుకు,
నవ్వులచే నన్ను నొవ్వనేయుకు,
చూపులచే నన్ను చొక్కనేయుకు,
పుణ్యమ్ము నీకుందు పోదామకృష్ణ!
నల్లనిపద్మమ్ము చెంచిత!
నీమోము చూడంగ చెంచిత!
తుమ్మెదలా యేమి చెంచిత!
జుమ్మన గ్రమ్మెడి చెంచిత!
జుంటి తేనెకలదొ చెంచిత!
నీమోము చూడంగ నే మోహపోతి
నీరంగు చూడంగ నే భంగపోతి,
నీచూపు చూడంగనే సోలిపోతి
జాగేలరావోయి, జామాయెకృష్ణ.
ఆపైని బిగియించి చెంచిత
ఆమోద వదలంగ చెంచిత
కాళ్లకు నీజట్టు చెంచిత
వ్రేళ్లాడబడియెను చెంచిత!
వేమారునే జూతు చెంచిత!
గందంపుచెట్టులు కదలేటివేళ
విరివిగా మెగ్గలు విరిసేటివేళ
కోయిల్లు కూతలు కూసేటివేళ
ఈ పొంగు నాకెట్టు లిముడంగవచ్చు
నీకింత పంతమ్ము నేనేమి నేతు!
అద్దాల పావుడా చెంచిత!
అది యేల గట్టితి చెంచిత
అందులో నారూపు చెంచిత
అందమ్ముగా జూతు చెంచిత!
తొందరలేలనే చెంచిత!
కలువల పుప్పొళ్లు కదలేటివేళ
సెలయేటి తుంపుర్లు చెలరేగు వేళ
రేయెండ మొలకలు రేకెత్తువేళ
మల్లెలు తావులు మసలేటివేళ,
తొందరలే పొమ్ము అందాలు సామి!
పుట్టమ్ము నీవేల చెంచిత
దట్టించి కట్టేవు చెంచిత
నట్టేట నావలా చెంచిత
బిట్టుగా బెదరేవు చెంచిత!
వెల్లివత్తును నేను చెంచిత!
అడవిని నలుపులూ అలమేటివేళ,
పులుగులు, యెలుగులు పొగిలేటివేళ,
కలుగులు నాగులు కదలేటివేళ,
సింగమ్ము లాకట చెలరేగువేళ
నీతోడు లేకుండ నే నుండజాల!
పులికట్టు నేర్తువు చెంచిత
గిలియేల పట్టెనే చెంచిత
నాగుబాము కడుదు చెంచిత
నాతోడు లేలనే చెతచిం!
బీతేల గల్గెనే చెంచిత!
బలమెల్ల నీయందు కలసిపోయేను,
ధైర్యమ్ము నీయందు తగిలిపోయేను,
మనసెల్ల నీయందు మాయమయ్యేను,
జీవమ్ము నీయందు చేరిపొయ్యెను
నేనెల్ల నీయందె నిల్చియుండేను
నీయందు దయగల్గు చెంచిత,
నే నేమి సేతునే చెంచిత
ఎనమండ్రు భార్యలు చెంచిత
ననుజేరియుండిరి చెంచిత!
నన్నింక విసువుము చెంచిత!
ఎనమండ్ర భార్యల నేలేటివాడ!
కూరిమి నన్నింక కొసరందుకొనుము
భారమ్ము నేగాను పరువేడబోను,
నీమమ్ము జెడుబోదు నీకున్నయంత
నాయందు దయగల్గి నన్నేలుకొనుము!
పోలేలనెత్తికి చెంచిత
కోరి తెచ్చుకొనగ చెంచిత
పదియారు వేలకు చెంచిత
కుదురుగా నుండిరి చెంచిత
గోపిక లందరు చెంచిత!
పదియారు వేలను పాలించువాడ!
భారమ్ముగాజాల పైనొక్కదాన!
సాకెల జెప్పెదు సరసంపువాడ!
పోరుగల్గుట లేల పొచ్చెమ్ములేల
వాదేలనాకుందు వంచింపకోయి!
నీవేడ నేనేడ చెంచిత
నిన్నెట్లు పెండ్లాడ చెంచిత
నే నిందు నిలువను చెంచిత
నిజ మింత చెప్పితి చెంచిత!
నేబోవుచుంటినే చెంచిత!
పోబోకు పోవద్దు పోరాదు వినుము
ఆడదాననునుచు నలుసు చేయాకు
చెంచుదాననునుచు చిందులేయాకు
ఆడవిదాననునుచు ఆప్యమాడాకు
నీ వెందుబోయేవు నేజూతుకృష్ణ!
పోలేక యుంటినే చెంచిత!
పోకుండనుందునే చెంచిత!
దారిజూపకయున్న చెంచిత!
తప్పత్రోవలబోను చెంచిత!
దారిజూపగనేర్తు చెంచిత!
సాహసమ్మది యింక చాలింపవోయి
మసకలు పడనుండె దెసలందుగనుము
కొండలు గుట్టలు కోరాడుచుండె
సందుసందునగాని జాబిల్లిచొరదు,
నీవెందుబోయేవు నేజూతుకృష్ణ!
కొండలు గుట్టలు చెంచిత
అండదండలు నాకు చెంచిత
అందేల భయముండు చెంచిత
త్రోవతప్పబోను చెంచిత!
త్రోవజూపానేర్తు చెంచిత!
కోరాడు త్రోవల కోడెత్రాచుల్లు
వెంటాడి కాటందు పెంజేరిపాము
దండజేరిన మ్రింగు కొండచిలువలు
దారిదప్పినబట్టు దాసారిపాము,
నీవెందుబోయేవు నేజూతుకృష్ణ!
దారితప్పగబోను చెంచిత
దారిజూచిపోదు చెంచిత
వెన్కముందుల జూతు చెంచిత
వేమారు పరికింతు చెంచిత
పామల కందను చెంచిత
దుప్పిపెత్తుటిమీద దప్పికగొనుచు,
చెంగుచెంగునదాటు సింగాల యెదుట,
చింతనిప్పులబోలి పొంతనే మెరయు,
పొంచున్న పులికండ్లకాంచినయంత!
నీవెందుబోయేదు నేజూతుకృష్ణ!
సింహంపుజాడలు చెంచిత!
చిన్నాడె యెరుగుదు చెంచిత!
పులికండ్ల యెరుపుల్లో చెంచిత!
తొలకరి మెరుపుల్లా చెంచిత!
తొంగినిక్ జూతునే చెంచిత!
సింహాల మర్రికి చేరువనున్న
పందుల దిబ్బకు పడమటిత్రోవ
అందీవుమసలంగ నడచెల్ల మ్రాయ!
కోరల దీటించి గొబ్బున దుముకు
పందులదాటంగ సందేమిలేదు!
పందిపోకడలెల్ల చెంచిత
ముందుగా నేర్తునే చెంచిత
పందుల కోరల్లో చెంచిత
చందురు కొంతులు చెంచిత!
కందు నీనవ్వులే చెంచిత!
కనుమలదాటంగ కష్టంబుతోను!
ఎడమ నున్నది యెనుబోతులోయ!
ఎగుపైన కొమ్ముల నెర్రనికండ్ల
కాళ్లు దువ్వుచుమీద కదియంగవచ్చు!
దండును నీవెట్లు దాటేవుకృష్ణ!
ఎనుబోతుమార్గాలు చెంచిత
కనిపెట్టియేబోదు చెంచిత
ఎనుమల నలుపులో చెంచిత
కనుమల నలుపులో చెంచిత
కొంతునీయందాలు చెంచిత
ఇరువాగుమలుపున యేనుంగుమడుగు,
అందులనేగంగ, నదరెడుగుండె,
పెళ్లుపెళ్లున చెట్లు విరచుచువచ్చు,
కొండలు కొండలు కదలంగవచ్చు,
మెండైనదండును మిగిలేదిలేదు!
మాయింటి బంధువు చెంచిత
మాయన్న యెక్కెను చెంచిత
ఏనుగు భయమేల చెంచిత
ఏనుగు నడకలో చెంచిత
కనుదు నీ నడకలు చెంచిత!
చెలపటనుండెను చెదురులయడవి,
రాపిడిచిచ్చుందు రవులుచునుండి
ఫెటఫెటామనిమ్రోయ ఫెళ్లునమ్రోయి,
బెదరిన యెలుబంట్లు వేగానదరుమ
నీవెందుబోయేవు నేజూతు కృష్ణ!
ఎలుబంటు నాబంటు చెంచిత
తొలుతనే గుర్తించు చెంచిత
గుర్తించి నన్మేచ్చు చెంచిత,
మెచ్చి యేమిచ్చునో చెంచిత!
ఇచ్చునేమో నిన్ను చెంచిత!
దయ్యాలగుట్టకు దాపునకేగ
కొరవుల బట్టును కొరకొరలాడి,
సవ్వారిమోతల సకిలించి కొసకు,
ముందర భగ్గున్న పొగలేకమండు,
దయ్యాలభూతాల దరిజేరలేవు
దయ్యాలు భూతాలు చెంచిత
దారి తొలగిపోవు చెంచిత
నాపేరు విన్నంత చెంచిత
నేపోదునేపోదు చెంచిత!
నిక్కువ మిది యింత చెంచిత!
పోవంగపోవంగ పొగరందినావు
ఎందుల కేగెద వేమని దలతు
ఎన్నెన్ని జెప్పిన ఇంతైన వినవు!
నాదెబ్బ జూచేవు నల్లనివాడ!
నారాకపోకలు చెంచిత
నలువైన యెరుగడ చెంచిత
కోపమ్ముతోబోను చెంచిత
కోపమ్ముతోరాను చెంచిత
పాపమ్ముపచ్చునే చెంచిత!
కాణాల్ కణాల్ మని కంసనమ్రోగ
అల్లెత్రాగూలాగి విల్లెక్కుపెడుదు
గుండెలు, గుండెలు గరిపెట్టికొడుదు,
కండాలు, కండాలు, కదలంగనేతు!
నాదెబ్బజూచేవు నల్లనివాడ!
కొట్టంగనేర్తువే చెంచిత
కొట్టననిల్తువే చెంచిత
మాటలచెరవను చెంచిత
ఆటలమరగేను చెంచిత!
పాటలకరిగేను చెంచిత!
మగవారులేకుండ మాయింటికాడ
నాతోడనీకేమి నాయాసులేల
చింతగున్నకుగట్టి చెండెదనిన్ను
మద్దిమానునగట్టి మట్టెదనిన్ను
పొమ్మింకచూచేను పొగరున్నదేమొ!
కోలతూపుదొడిగి కూలనేయాన
వాలుతూపుదొడిగి వాలనేయాన
బారుతూపుదొడిగి పండనేయాన
దూరుతూపుదొడిగి దూరనేయాన
పొమ్మింకచూచేను పొగరున్నదేమొ!
తూపులనేనేవు చెంచిత
చూపులమలపేవు చెంచిత
నీతూపు లెరుగుదు చెంచిత
చూపులేతూపులు చెంచిత
తూపులే చూపులు చెంచిత!
మోటదానానేను మూర్ఖురాలాను
చెంచుదానానేను చెనటిదానాను
మొరటుదానానేను కరటిదానాను
కఠినురాలానేను కటికదానాను,
నాతప్పుశమియించి నన్నేలుకృష్ణ!
మోటుదానవుగావు చెంచిత
మొరటుదానవుగావు చెంచిత
మెల్లనిదానవే చెంచిత
చల్లనిదానవే చెంచిత!
నల్లనిదానవే చెంచిత!
కొట్టెడ నంటిని కోసెదనంటి
తిట్టెదనంటిని తిమ్మెదనంటి
కొట్టిననాచేయి కూలిపొయ్యెను
తిట్టిననానోరు చెట్లలయ్యెను!
పుట్టలయ్యెను గుట్టలయ్యెను!
తిట్టుకొనగబోకు చెంచిత
ఒట్టుబెట్టుకొనుదు చెంచిత
పట్టుపట్టితిపేవు చెంచిత
ఎట్టులతప్పను చెంచిత
ఎందుల కేగేను చెంచిత!
నాసామి నాకృష్ణ నన్నేలువాడ!
పూజింతు రావోయి పూవులలోన
పోదామురావోయి పొదరిండ్లలోకి
చూతామురావోయి సోకైనవన్ని
నాతప్పుశమియించి నన్నేలుకృష్ణ!
నీ మేనుకరినంబు చెంచిత
నా మేనుకందిన చెంచిత
చెప్పకచెప్పను చెంచిత
చేసినచర్యలు చెంచిత!
వేసినగంతులు చెంచిత!
కఠినంపు నా మేను కరుగదాయేను
మొరటైన నా మేను విరుగదాయేను,
బలమైన నా మేను పసలదాయేను
చేటైన నా మేను చిట్లదాయేను,
ఏమిసేతును కృష్ణ! యేమైన సేతు!
అటులనే యుండుము చెంచిత!
అందమ్ముగా నుందు చెంచిత
గట్టితనము చూచి చెంచిత
గడుసుతనము చూచి చెంచిత
గగ్గర్ల బొడమెను చెంచిత
పిల్లనగ్రోవిని మెల్లగ నూదు
కరగిపోయా మేను కదలుచు వేగ
నీరమ్ముగానాచు నేరులుగట్టి
వెల్లువవేయును నల్లనివాడ!
వరదలై పారేను వరిఝంపుమోయి!
ఏరులై పారంగ చెంచిత
వరదలై పారంగ చెంచిత
తరగలు సేసాడు చెంచిత
సురుగులు సేసాడు చెంచిత!
పరుగులుసేసాడు చెంచిత!
చేతచేయిగలిపి సింగారమొప్ప
చేతుల నూపుచు చిరిమువ్వలగుర
మాటలాడుకొనుచు మరి చూచుకొనుచు
తాకుచు పీడుచు దరిజేరుచుంటి!
పోదాము రావోయి పొదరిండ్లలోకి!

సంస్కారమంటే ఏమిటి?

సత్యదుర్గేశ్వరకవులు - శతావధానులు

పూర్వంనుంచీ ఉన్న ఆచారమనండి! విషయమనండి!—ఏమనండి!—మార్పుచెందడమే—సంస్కార మనిపించు కొంటుంది. మానవప్రకృతిలోని రెండుభేదాభిప్రాయాల రాపిడివల్లనే సర్వజన మంగళకరంగా ఉండే ప్రకృతి కలంకార ప్రాయమైన సంస్కారం తటస్థిస్తుంది. ఏమంటారా? ఆచారాలు నానారకాలు. దేశస్థితినిబట్టికొన్ని—దేశీయస్థితినిబట్టి కొన్ని-జాతీయస్థితినిబట్టి కొన్ని-అవసరాన్ని పురస్కరించుకొని కొన్ని—ఇట్లే- నానాతెన్నులు పూర్వంనుంచీ కనిపిస్తూనే ఉన్నాయి- కాకపోతే- నేటికి గూడా వాట్లనే అక్షరాలా తూ. చా తప్పకుండా ఆచరించాలి. అంటే? అది మూఢాభిప్రాయంగా భావించివలసివస్తుంది. ఏమంటే? విజ్ఞానం విశేషంగా వ్యాపించిన ఈ రోజుల్లోగూడా- "మహాజనోయేనగతః" అన్నట్లు— వారివెనకాలవారే వీరనకుండా వీరుచేసేపనిలోని ఆంతర్యాన్ని ఆకలింపు చేసుకొని - దానివల్ల చిత్తప్రవృత్తి బాహ్యప్రకృతిలోని ఒకచెడుమార్గాన్ని అరికట్టి ఫలానా ఋజుమార్గాన్ని స్థిరీకరించగలదు అనే నమ్మిక మనకు కలిగిననాడే వారి మార్గాన్ననుసరిస్తే బాగుంటుం దని మా అభిప్రాయము. ఏమంటారా? ఈ మధ్య 7 ఏప్రియల్ 1941 లో వెలువడిన దివ్యవాణి అనే పేపర్లో కే. సత్యనారాయణ శర్మగారనే ఒక పూర్వాచారనిష్ఠాగరిష్ఠుడు- ఎప్పుడో-బ్రహ్మశ్రీ - శతావధాని చెళ్లపిళ్ల వెంకటశాస్త్రుల వారిచేత - గృహలక్ష్మి అనే పేపర్లో - వ్రాయబడ్డ-"విధవలు అన్యథా చరించుటకన్న- పెండ్లి చేసుకోవడం మంచిది—" అనే అభిప్రాయపూరిత వ్యాసాన్ని శంకిస్తూ—ధర్మజ్ఞులైన మీబోటి పండితులే ఆలాగు రాయవచ్చునా? అనియు - విధవా సంతానమయిన గోళకులతో ఈ ప్రపంచకమంతా అలముకుపోతే హైందవ ధర్మమే లాగు నడుస్తుంది-అనియు- ఏమో కొంత చాదస్తంగా కలాన్ని నడిపించారు—? దీన్ని బట్టి వారికున్న పైదికవిజ్ఞానాసక్తి - ఆచారాభిలాషతో గూడా మనకు తెలుస్తూనే ఉంది-అంతే గూడా కాదు. సంస్కరణయెడల-సంస్కర్తల యెడల వారికున్న అభిప్రాయం గూడా వ్యక్తమవుతూనే ఉంది - కాకపోతే మాత్రం - ప్రతి సంస్కరణాభిలాషి గూడా వారి వ్యాసం చదివేటప్పటికి వారి అర్థశూన్యజ్ఞానానికి - ఆశ్చర్యపడకపోడనుకుంటాము—ఏమంటారా? ప్రపంచకంలోని వివిధవిషయాలలోను - ప్రభుత్వంగాని-శక్తి సామర్థ్యాలుగల పండితులు గాని శాసిస్తేనే ఆ విషయం అందరికీ తొందరలో ఆచరణయోగ్యమవుతుంది-ధర్మాధర్మాల నిర్ణయం గూడ లోకానుసారులైన పండితప్రకాండుల విజ్ఞానంవల్లనే నూత్నరూపం యేర్పాటవుతుంది. ఆ నూత్నరూపంలోనే భౌతికప్రపంచంలోని వివిధ అనర్థకాల్ని త్రుంచివేసేశక్తి కాండవిస్తూ ఉంటుంది. అదేగదా సంఘానికి హాయినిచ్చే ఆప్తబంధువు—ఏమంటారా? ప్రాయపుప్రొద్దు మధ్యాహ్నాన్ని అతిక్రమించని బాలికలకు సైధవ్యంవస్తే స్వభావంలోని కామప్రవృత్తిని అణచిపెట్టి సంచరించాలంటుంది మన ధర్మశాస్త్రం— అణచిపెట్టడం అసంభవం గనుక—(వేగనిరోధాన్ని వైద్యశాస్త్రం గూడా ఆమోదించదు.) వయస్సు-అతిక్రమించని ఆడపడుచులకు మళ్లీపెళ్లి జరిగించాలని సంస్కారప్రియుల అభిమతం— ఈ భేదాభిప్రాయాల సంఘర్షణలో-అనేక యుక్తి ప్రయుక్తులతో వాదప్రతివాదాలు ఖండనముండనాలు రాద్ధాంత సిద్ధాంతాలు బయలుదేరుతున్నాయి - సనాతనమతంలోని ఒకయుక్తిని ఉల్లేఖించి మరీ పైప్రకృతాన్ని అనుసరిద్దాము-శారదాబిల్లుఅంటూ ఒకచట్టం వచ్చిన సంగతి-రజస్వలానంతర వివాహాన్ని అది ఆమోదిస్తుం దన్నవిషయమూ - ప్రతివారూ ఎరిగిన విషయమేగదా?-దీని కి ప్రతిగా-(అంటే రజస్వలానంతర వివాహం శాస్త్రవిరుద్ధం గనుక) సనాతనులంతా గలసి-ఉద్దిష్ట వివాహవిధానమంటూ ఒకదానిని ఆచరణలో పెట్టడమన కుపక్రమించారు—ఉద్దిష్ట వివాహమంటే? బాహ్యమైన బాజాబజంత్రీల చప్పళ్లేమీ అక్కరలేని పద్ధతిలో—మాఅమ్మాయిని మీ అబ్బాయికిస్తాము - అని మనస్సా ఉద్దేశింపబడ్డప్పుడే పెళ్లి అయిపోయినట్లు లెక్క - అన్నమాట-ఈ ఉద్దిష్టవివాహంవల్ల - ఇటు రాజశాసన ధిక్కారంగాని-అటు - ధర్మశాస్త్ర ధిక్కారంగాని లేకుండా ఉంటుంది-అనియ్యేవే - ఆయుక్తి సారాంశం; - అయితే ఈ ఉద్దిష్టవివాహం అయిపోయిన ఏకొద్దిరోజులకో వరుడు దైవవశంవల్ల మరణిస్తాడు - అప్పుడా అమ్మాయి- వైధవ్యాన్ని అనుభవించాలా?-లేక-మరో ఉద్దిష్ట వివాహంగాని - అక్షతయోనికలదైతే ప్రౌఢావివాహం గాని చేసుకోవచ్చా? - "సాచే దక్షత యోని స్స్యాత్ - పునస్సంస్కారమర్హతి" - అక్షతయోనిగల స్త్రీ అయితే తిరిగి పెండ్లి యాడవచ్చును—అనిగాని—"నష్టే - ప్రవ్రజితే - అంటూ-వరుడు పరదేశమేగినా - భ్రష్టుడయినా. సన్న్యసించినా ఇల్లాంటివే మేనా సంభవిస్తే ఆఅమ్మాయికి తిరిగి పెళ్లిచేయవచ్చును-అనిగాని ధర్మపన్నాలు చెపుతారని మేమెరుగుదుము-కాకపోతే మాత్రం-ఆపై విషయాలతో పూర్వులు సమర్థవంతూడా? సత్యంతరం కానిపింపనప్పటి సంస్కారమేగాని వేరొందుకాదనియ్యేవే-మనం తెలియడం గూడా అవుసరము— మహాపురుషులు ఇటువంటి ధర్మసందేహాలు వచ్చినప్పుడే పూర్వ మెప్పుడో—పైరీతిగా శాస్త్రబద్ధం చేసి శాసించియుంటారు. కాబట్టి మనమేకాకుండా - పూర్వీకులలో గూడా అనేక మంది ఈవిషయంలోనే కాకుండా - ఈలాంటి అనేక విషయాలలో- ఆయా కాలానుగుణ్యాలయిన తీర్పులు చెప్పి భాయపరిచారని మనం గ్రహించాలి. అదిన్నీగాక- తాటకాసంహారం గావించిన శ్రీరాముని చేత- వాలివధలోని శ్రీరాముని కృత్యం, కురుయుద్ధంలో పాండవపక్షపాతం వహించిన శ్రీకృష్ణుని అన్యాయచేష్టలు- శాస్త్రధర్మ-దూష్యాలయినా? కాలాన్ని బట్టి- ఆసంస్కారం అఖిల ప్రజామోదాన్ని పొందలేదా?— జాతిధర్మాన్ని బహిష్కరించి అధర్మమార్గాన్ననుసరిస్తే ఆనాడు- ఆవిషయా లెందు కామోదింపబడాలి?- ఈ నాడీ విధవావివాహా లెందుకు సంస్కరింపబడకుండాలి?—మతరీత్యా- విధవావివాహాలకు సంక్రమించే. దోషంలాంటి దోషం- జాతిధర్మరీత్యా- ఆ పైవిషయాలకు మాత్రం - ఎందుకు సంక్రమించదు?- శారీరకమైకంతో కూడే కామాన్ని నిలుపుదల చేయడం యౌవనవంతులకు కూడదని- ఆయుర్వేదం ఘోషించడమే కాకుండా- ఆనిలుపుదల ఆశక్యమని కూడా అందరూ ఎరిగినదే?- ఆలాంటి విషయములో- యువతులై - అనాథలై - ముద్దుముచ్చట లేమీ యెరుగక - చిన్నతనంలోనే అస్వాతంత్ర్యంచే గొంతుక కోయబడిన అబలలకు మళ్లీపెళ్లి చేసి సన్మార్గులను జేయడం మంచిదో? లేక-బాల్లు అడ్డమైన తిరుగుళ్లూ తిరుగుతూ వర్ణసాంకర్యాన్ని చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోవడం మంచి దోరవంత ఆలోచిస్తే సత్యనారాయణశర్మగారికి మాత్రం తేలకపోతుందా విషయము - అని మ

తమాషా! ఖులాసా!

(3- వ పేజీ తరువాయి)

అంత మందిదనేవాడు. ఎందులోపడితే అందులో ఏదో ఒక సైటామీను ఉన్నదనేవాడు. సైటామీను అనే నిన్నటి "ఇంగ్లీషు గలబంగులేదను సంబేహము వలదు" మనోట కూరకాండస్తంభంలో కూడా చూపించినట్లనేవాడు నరసింహం. భోజనానికి కూర్చుంటే, 'ఏ' సైటామీనుతో మొదట అన్నంకలుపుకొని తిని, తర్వాత 'బి' సైటామీను తిని, యీవిధంగా వరుసగా, ఏ- బి- సి- సైటామీనులు తినాలనేవాడు. నరసింహం గారి పెద్ద డాక్టరు చదువుకగా అని, మొన్న సుబ్బన్నశాస్త్రిగారు వచ్చి తన వంట్లో నీరసంగాఉంటోందని, నిక్కాకగా ఉంటోందని చెప్పి ఏదైనా వైద్యసలహా చెప్పమన్నాడు. నరసింహం వెంటనే ఆయనను పడదోసి, నాలుక వెళ్లజెట్టించి, కడుపు కొట్టి,గుండెల్లోనెయ్యివేసి, నుదుటిమీటకరింపజేసి, నెత్తురు కంటజూచి, ఆ బ్రాహ్మణ్ణి ఆరీతిగా అన్యాయంగా అనేక ఘోరహింసలపాలుజేసి, ఆఖరుకు ఒక్కటే తిరుమంత్రం ఉపదేశించాడు. "మీకు శరీరధాతువులన్నీ లోపించి ఉన్నాయి. కనుక సైటామీనులు ఎక్కువగా తినాలి" అన్నాడు. ఆమాట విసగానే సుబ్బన్నశాస్త్రిగారు మండిపడి "అరరే! ఇంగ్లీషుచదువు చదవగానే కళ్లు నెత్తిమీదికొచ్చి నా యానీ కు? బుద్ధిలేకుండా మాట్లాడుతావు! ఎంతో నీమంగా నిష్ఠగా బ్రతుకుతున్న నన్ను పట్టుకొని, సైటామీనులుతిను, కొరమీనులు తిను, మట్టగడిసెలు, బొమ్మిడాయిలు, ఇంగిలాలు, తిమింగిలాలు తినమంటావుటయ్యా! ఇంగ్లీషు నేదివిన మీరు భ్రష్టులై, చేపచమురులూ, కోడిగుడ్లూ తింటే నన్నుకూడా తినమంటావు టయ్యా! మత్స్యమాంసాదులు తినేవాళ్లకి చెప్పే మీనభక్షణం నాకు పథ్యంగా పెట్టావుటయ్యా! చాలు! చాలు! నీ విద్యకు నీవైద్యానికి సంతోషించాను" అని నరసింహాన్ని మళ్లీ నోరెత్తకుండా చేసాడు. సైటామీనుమాట మళ్లీ అంటే మాట దక్కదన్నాడు. సైటామీను అంటే ఏమిటో పాపం! సుబ్బన్నశాస్త్రిగారికి తెలియలేదు. "జీవధాతువులు" అని స్పష్టంగా తెలుగులో చెప్పితే బోధపడేది.

ఎన్ని చెప్పినా, ఎవరు చెప్పినా ఒక్కటే మాట. మనం నాలుగుకాలాలపాటు బ్రతికి బావుండాలంటే దంపుడుబియ్యం తినడం, ఆవుపాలు తాగడం మంచిదని గ్రహించినట్లుగానే, ఆకుకూరలుకూడా తినాలి. సర్వసాధారణంగా అందరికీ సులభంగా సమృద్ధిగా దొరికేది, మద్రాసోపేతంగా తిన దగినది తోటకూర గనుక, తోటకూరదొరికితే తప్పకుండా తింటూఉండాలి. మనమాట నరసింహోపాసనవల్ల సీతారామయ్యగారు చెప్పినా, సైటామీనులజాబితాచూచి నరసింహం చెప్పినా, అనుభవాన్నిబట్టి నేను చెప్పినా, ఎవరు చెప్పినా ఒకటేమాట. బ్రతికి వుంటే బలుసాకుతింటాము అని అంటారుగాని, ప్రాణగండం తప్పి బ్రతికిన తర్వాత బలుసాకుతినరు, బచ్చలిఆకుతినరు. బలుసాకు ఎందుకు తింటారు? బంగారాదుంపలకూర తింటారు గాని? ఇంగ్లీషు చదివినవాళ్లకు తోటకూర అంటే తృణీకారం అసలు. ఇంగ్లీషువాళ్లకు తోటకూరఅంటే ఎమిటో తెల్సునా? తోటకూర పేరు తెలుసునా? "తోట-కు-రా" అంటే "Garden-to-come" అని ఇంగ్లీషులోకి తర్జుమా చేసినవాళ్లు కూడా ఉన్నారు. తెలియక పోతే తెలియనట్లుగా ఉండాలి గాని సీతారామయ్యగారి ఉపదేశాన్ని అపార్థం చెయ్యకండి. ఆయన ఉక్కుముక్కవంటి మనిషి. తోటకూరకాడలో ఆలోహంఉంది. నరసింహమూర్తి ఉక్కుస్తంభంలోనే ఉద్భవించాడు. ఆయన నారసింహోపాసకుడు. తోటకూర అంటే నరసింహాకాము. ఈ నరసింహాకాన్ని తిన్నవాడు నరసింహశాబరం అవుతాడు. అయినా, మీకు పెరటిలో మొక్క మందుకు పనికిరాదు. మాలిక పేరు చెప్పితే మందుకూడా పేలవం అవుతుంది. అందుకు సందేహంలేదు. వైదిక తోటకూర వైద్యం అని సోసిపేయకండి. ఒక్కమండలంపాటు సేవించండి. అప్పటికీ మీకు నమ్మిక్యకపోతే మా తోటకూర కాడలు మాకు వాపసుచెయ్యండి కావలసిన వారికి మా చిత్రవాడలో సీతారామయ్యగారు సరఫరా చేయగలరు. సరఫరా చేయకుండా చేస్తారు.

మ॥ రా॥ శ్రీ తోటకూర సీతారామయ్యగారికి, చిత్రవాడ (పోస్టు) అని వ్రాయండి.

ఆంధ్రదేశ వార్తలు

పలమనేరు

జూన్ 12:—శ్రీ సి. యం. వృద్ధస్వామయ్యంగారును, తెలుపల్లి, నారాయణరావుగారును, శ్రీనివరాం ఆచారి గారును 11 తేదీన నరసింపల్లి అను గ్రామమునకు వచ్చి ఘనజనసమక్షంలో నిర్మాణ కార్యక్రమము నకు శంకుస్థాపనయు, కాంగ్రెసు ఉద్యమమునకు శంకుస్థాపనయు నపన్యసించిరి. (స్వ. వి.)

కుప్పం

జూన్ 13:—గుట్టపల్లి గ్రామంలో గరిసె భాగ్యి గ్రామంలోను దొంగసారాయి తయారు చేసి విక్రయం చేయుచున్నారని తెలసి 12 తేదీన కుప్పం సబ్ ఇన్‌స్పెక్టరు మునిసామి రెడ్డిగారును జిల్లా ప్రొహిబిషన్ సిబ్బందిని సిబిక్కుగార్లు కమాండెంటు హోం. ఆర్. శేషాద్రి అయ్యంగారును సిబిక్కుగార్లు పార్థసారథిని అడ్వొకేటు డి. శ్రీనివాస అయ్యంగార్ సుందరరాజ అయ్యంగార్లు మొదలైనవారు ఆగ్రామాలకుపోయి అచ్చట కాచుతూయుండిన బట్టీలను స్వాధీనం పట్టుకొనిరి. 10 పదిసీసాలకుపైగా సారాయిన్నిపూట భానలున్న దొరకెను. ఆరుమందిని అరెస్టు చేయుచున్నారు. (స్వ. వి)

బరంపురం

జూన్ 12:—బరంపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ దినోత్సవము పత్రదినము జరిపిరి. అంతమున టీ పార్టీ గావించబడెను. డైరక్టరులు కొంతమందిన్ని కమిషనర్, మునిసిపల్ సబార్డినేట్సు, కౌన్సిలర్సు ముఖ్యంగా యిందులో పాల్గొనిరి.

గంజాంజిల్లా ట్యూబర్ క్లోసిస్ సంఘ నిర్వాహకముక్రింద రావుబహదూర్ ఎస్. ఎ. అప్పారావుగారు పై ప్రదర్శనము యీ నెల 7, 8, తేదీల జరిపిరి. ప్రదర్శనము జరిగిన 2 దినములు ఎంతోమంది జనమువచ్చి చూచివెళ్లిరి. కరపత్రములు అన్నిభాషలలోను అచ్చొత్తించి పంచిరి.

శ్రీకాకుళం

జూన్ 13:—నిన్నటి సాయంకాలము జరిగిన న్యూన్సిపల్ కౌన్సిలు శ్రీచల్లాసత్యనారాయణ నాయుడుగారి అధ్యక్షతను సమావేశమై యీపట్టణములో ముఖ్యమైన 5రోడ్లకు సుమారు 3 మైళ్లు పొడవునకు తారుచేయించుటకు తీర్మానించిరి. యిందులకు గాను ప్రభుత్వం వారు రు 25,000 లు యిచ్చుటకు నిశ్చయించిరి. తారురోడ్లకు అగు ఖర్చులో ¾ వంతు ప్రభుత్వము యిచ్చెదరు. పట్టణములో నీటి కొళాయిలు 60 వరకు ప్రస్తుతము ఏర్పాటు చేయుచు అది ముఖ్యమైన సెంటర్లలో పెట్టుటకు తీర్మానించిరి. ప్రభుత్వమువారు యీ న్యూన్సిపాలిటీకి యింజనీరును నియమించవలె నని ప్రాసినవిషయమై చర్చించుచూ, ఆర్థికలోటువల్ల యిప్పుడు నియమించలేమని తీర్మానించిరి. (స్వ. వి.)

తెనాలి

జూన్ 13:—

తెనాలి డివ్యూటి కలెక్టరు ఆఫీసు ఆవరణలో నిన్న పుదయం 8 గంటలకు ఆర్. జి. పాలుగారి అధ్యక్షతను తెనాలి ఆఫీసర్ల క్లబ్బు భవనమునకు శంకుస్థాపన గావింపబడెను.

తెనాలి తాలూకాహైస్కూలు క్రీడలలో 19వ తేదీ నుండి జరుగనున్న ఆటలపోటీలకుగాను ఈక్రిందివారిని కమిటీ సభ్యులుగా ఎన్నుకొనిరి. అధ్యక్షులు శ్రీ రాలి సత్యనారాయణదొరవారి బి. ఎ. (వైర్మన్) ఉపాధ్యక్షులు ఆర్. డి. పాలు. (డివ్యూటికలెక్టరు) కార్యదర్శి శ్రీ. టి. యస్. నారాయణమూర్తిగార్లుపై పోటీలలో పాల్గొనుటకు గాను మద్రాసురాష్ట్రి చదరంగచాంపియన్ శ్రీ దీక్షిత్ (పిఠాపురం) గారు విచ్చేయుదురని తెలియుచున్నది. (స్వ. వి)

సంస్కార మంటే ఏమిటి?

(4 వ పేజి తరువాయి)

లో ప్రపంచకమంతా చెడిపోయినట్లుగా తోస్తోంది. వారికి సంస్కారాలయెడ యిష్టంలేకపోతే కిమన్నాస్తిగా ఎవరిజోలికీ పోకుండా వారికృష్ణాలు వారు చెరపేర్చుకోవచ్చునే?-ఎందులకీ రాద్ధాంతసిద్ధాంతాలు-?-

"శ్లో॥ పూర్వాచార పరాయణత్వమునన్నే
పోవంగ మీకిచ్చయే- సర్వాధీశ
లోకర్లజోలియది యేలా? మీకు మీ
యంతేమా - సర్వర్థంబుల సాగదేసి
కొను దీపం దుత్తేమంపుంగతుల్ -
గర్వంబుక్కగాని ఒప్పనెంచకుడు - "
పాణిగ్రహీతనుండి-

అంతేగాని సంస్కర్తల దృష్టిలో మానవ - ప్రకృతి-ధర్మాన్ని పురస్కరించుకొని దిద్దుబాట్లు సమస్త ప్రజామోదాన్ని బడసిన విషయాలలో ప్రేలుపెట్ట బోగ్గుపడదం అనవసరమని మనవిచేస్తూన్నాము- ఇంతేగాకుండా- ప్రకృతివ్యాపారాని కుద్దేశమయిన - విధివావాహ సంస్కారం దేశగౌరవాన్ని కాపాడిదేగాని-అపకీర్తిదాయకం కాదనికూడా మనవిచేస్తూ విరమిస్తున్నాము - ఓమిత శివమ్-

రేడియోవార్తలు

(17 6 1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం : 7-30 ఘం. తెలుగులో వార్తలు. 7-40 ఘం. తమిళమున వార్తలు 7 50 ఘం. శ్రీమతి పి. యస్. రాజలక్ష్మి (గాత్రం) 8-15 ఘం. ఆంగ్లమున వార్తలు. 8-25 ఘం. ఫిలింపాటల రికార్డులు. 9-0 ఘం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం : 1-30 ఘం. ఆంగ్లమున వార్తలు. 1-35 ఘం. శ్రీమతి పి. యస్. రాజలక్ష్మి (గాత్రం) 2-0 ఘం. తమిళమున వార్తలు. 2-5 ఘం. తెలుగులో వార్తలు. 2-10 ఘం. నిర్బంధముగా పుచ్చుకొనే లంచం (గాంధీజీ) వాక్చిత్రగారి ఆంగ్లనాటిక.) 2-25 ఘం. ఫిలింపాటల రికార్డులు. 3-0 ఘం. ముగింపు.

(211 మీటర్లు.) సాయంకాలం: 4-0 ఘం. పిల్లలకై ప్రసారం (తెలుగు) 4-30 ఘం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 ఘం. శ్రీ కే. జనార్దనాచార్యులు (వీణ) 5-45 ఘం. జంత్రసమ్మేళనం. 6-0 ఘం. ఆంగ్లమున వార్తలు. 6-5 ఘం. శ్రీ పి. రఘురామయ్య రికార్డులు. 6-15 ఘం. శ్రీమతి ఆర్. బి. లక్ష్మీదేవి రికార్డులు. 6-30 ఘం. తమిళమున జంగంపాట. 7-0 ఘం తెలుగులో వార్తల సమర్శ. 7-10 ఘం. చౌడయ్య ఫిడేలు రికార్డులు. 7-15 ఘం. వాణిజ్యవార్తలు. 7-20 ఘం తెలుగులో వార్తలు. 7-35 ఘం. తమిళమున వార్తలు. 7-50 ఘం. శ్రీ యం. కే. త్యాగరాజభాగవతరు (గాత్రం) 9-0 ఘం. వార్తల అమెరికనువిమర్శ (డబ్ల్యు. హెచ్. లయాన్) 9-10 ఘం. గ్రామఫోను రికార్డులు. 9-15 ఘం స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 ఘం. ఆంగ్లమునవార్తలు. 9-30 ఘం. బి. బి. సి. వార్తలు 9-45 ఘం. వర్తమానవిశేషాలు (బి. బి. సి. ప్రసారం) తదనంతరం 60.98 మీటర్లలో వలె. 10-30 ఘం. ముగింపు.

(41-27 మీటర్లు.) సాయంకాలం 4-0 ఘం. నుండి 5-45 ఘం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 ఘం. విరామం.

(60.98 మీటర్లు.) 6-0 ఘం. నుండి 6-5 ఘం. వరకు 211 మీటర్లలో వలె. 6-5 ఘం. గ్రామీయులకై ప్రసారం. (తెలుగు) 6-30 ఘం. నుండి 9-30 ఘం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 ఘం. శ్రీ ఉన్నాద్దనాచార్యులు (వీణ) 10-0 ఘం. శ్రీ సంబైజ వైద్యనాథభాగవతరు, శ్రీ పల్లపెద్ద సుబ్బరావు రికార్డులు. 10-30 ఘం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (396 మీటర్లు.) ఉదయం : 7-30 ఘం. సంగీతం. 7-40 ఘం. తమిళమున వార్తలు. 7-50 ఘం. గ్రామఫోను రికార్డులు. 8-15 ఘం. ఆంగ్లమున వార్తలు. 8-25 ఘం. శ్రీ కే. వి. సదాశివం (గాత్రం) 9-0 ఘం. ముగింపు.

2-వ ప్రసారము. మధ్యాహ్నం: 1-0 ఘం శ్రీ ఆర్. ఆర్. కేశవమూర్తి ఫిడేలు రికార్డులు. 1-15 ఘం. హబీబ్ ఖాన్ వారంగి రికార్డులు. 1-30 ఘం. ఆంగ్లమున వార్తలు. 1-35 ఘం. శ్రీ కే. వి. సదాశివం (గాత్రం) 2-0 ఘం. తమిళమున వార్తలు. 2-5 ఘం. వేంగిపాఠశాల 2-30 ఘం. ముగింపు.

3 వ ప్రసారం : సాయం. 5-0 ఘం వాద్యసంగీతం. 5-15 ఘం. శ్రీమతి పి. సుబ్బరామమ్మ (గాత్రం) 6-0 ఘం. ఆంగ్లమున వార్తలు. 6-5 ఘం. గ్రామఫోను రికార్డులు 6-30 ఘం. గ్రామీయులకై ప్రసారం. 7-0 ఘం. మహాకావ్యాల పఠనం (ఏ. ముత్తుశివం) 7-15 ఘం. ఏ. బి. ఆర్. వాద్యసంగీతం 7-30 ఘం. ప్రకటనలు. 7-35 ఘం. తమిళమున వార్తలు. 7-50 ఘం. మదరాసులో వలె. 9-0 ఘం. కాశీకంకుమం (సుందరగారిచే నిన్నకథ) 9-15 ఘం. గ్రామఫోనురికార్డులు. 9-20 ఘం. ఆంగ్లమున వార్తలు. 9-30 ఘం బి. బి. సి. వార్తలు. 10-0 ఘం. ముగింపు.

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జూన్ 14:—

గవర్నమెంటు సెక్యూరిటీలు

2½%	,,	1948/52	97-9-0
3%	,,	ఋణము 1941	100-7-0
3%	,,	1951/54	99-14-0
3%	,,	1963/65	95-1-0
3%	,,	1946	101-12-0
3½%	వడ్డీ	ప్రభుత్వపత్రములు	95-15-0
3½%	ఋణము	1947/50	102-14-0
4%	,,	1948	104-2-0
4%	ఋణపత్రము	1960-70	108-15-0
4½%	,,	1955-60	112-10-0
5%	,,	1945-55	111-1-0

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు	265-0-0
బొంబాయి కలంకారి	1065-0-0
సెంట్రల్ ఇండియా	297-8-0
సెంచరీ	411-0-0
కొలాబా	172-8-0
గోకాక్	208-8-0
ఇండియన్ స్లీచింగ్	129-0-0
కోహినూర్	421-0-0
మోనిక్సు	255-0-0
పోలాపూరు	2910-0-0
సింప్లెక్సు	117-0-0
స్వదేశీ	297-0-0
విష్ణుమిల్లు దూది	1232-8-0

మిశ్రమములు

ఆల్‌కాక్	557-8-0
బిలాపూర్ షుగర్	207-8-0
బొంబాయి, బర్మా	466 4-0
బొంబాయి, బర్మా (కొత్తది)	171-14-0
బొంబాయి స్టీం	814-0-0
బొంబాయి టెలిఫోన్	85-8-0
బొంబాయిట్రామ్	132-0-0
బ్రిటిష్ బర్మా పెట్రోల్	3-8-9
సింధియా స్టీం	20-1-0
కిర్‌లాస్ పూరు	29-8-0
ఆంధ్రవల్లి	1650-0-0
తాతాపవర్	1597-8-0
తాతా హైడ్రో	178-0-0
తాతా స్టీల్ (డిఫర్డు)	1925-0-0
తాతా ,, (ఆర్డినరి)	374-8-0
ప్రెమియర్ కన్‌స్ట్రక్షన్	93-8-0
ఇండియన్ బిరన్ అండ్ స్టీల్	30-12-0
బర్మా కార్పొరేషన్	4-7-0
ఇండియన్ కాపర్	2 1 0

విదేశధరలు

(తూటరు ప్రత్యేకసర్వీసు)

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 14:—

		కడపటిధర	నేటిధర
జూలై		13.88	13.94
అక్టోబరు		14.08	14.11
డిసెంబరు		14.14	14.21
జనవరి	1942	14.17	14 25
మధ్యరకము బోజరు		14 57	14.63

July (Highest) 13.99 at 12.50 P. M.
,, (Lowest) 13.82 at 10.00 A. M.

న్యూయార్కు మారకం

న్యూయార్కు, జూన్ 14:—

	నేనుకటి ముగింపు	నేటి ముగింపు
కే. టి. న్యూయార్కు లండను మీద	4.03½	4.03½

ఎలెక్ట్రిక్ ఆక్మీరు	12-3-0
బొంబాయి సుబర్బను	183-2-0

సిమెంటు

అసోసియేటెడ్ సిమెంటుకంపెని	139-8-0
న్యూ ఇండియా ఇన్సురెన్సు	45-0-0
తాతా స్టీల్ 6% 1-వ ఋణము	212-8-0
7½% 2-వ ఋణము	151-4-0

బ్యాంకులు

సెంట్రల్ బ్యాంకి	45-8-0
ఇంపీరియల్ పూర్తిగా చెల్లించినది	1580-0-0
,, సగము చెల్లించినది	388-12-0
బ్యాంకు ఆఫ్ ఇండియా	143-0-0
రిజర్వుబ్యాంకు	104-0-0

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జూన్ 14:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు ధరలు క్రింతివిధముగా ఉన్నవి:—

		రు. అ. పై
బ్రోచ్	(జూలై-ఆగస్టు)	261-4-0
,,	(కొత్త ఏప్రిల్-మే 1942)	260-0-0
ఉమ్రా	జూలై	204-4-0
,,	(డిసెంబరు-జనవరి)	209-0-0
బెంగాల్	జూలై	151-8-0
,,	(డిసెంబరు-జనవరి)	158-8-0
బ్రోచ్	(ఏప్రిల్ - మే 1942)	
,,	,, అత్యధికధర	260-4-0
,,	(ఏప్రిల్ - మే 1942)	
,,	,, అత్యల్పధర	256 4 0



ఉత్తరమునుండి దక్షిణ మువరకు, తూర్పునుండి పడమరవరకు — ఉర్దూలో అయినను తెలుగులోనైనను, బెంగాలీలోనైనను, గుజరాతీ, ఇంగ్లీషులో ఐనను లేక మన యితరభాషలలోనైనను అందరు దానినే చెప్పుదురు. ఒక్కమాటపని చేసిన మా క్రొత్త 'వత్ని'కి అభివందనములు కుప్పలుతిప్పలుగా వచ్చి చేరుచున్నవి. మేమేమాత్రమును ఆశ్చర్యపడలేదు. నిజానికి 'వత్ని'ని సరిగ్గా వారు చెప్పుటయే సత్యము. ఒక ప్రత్యేకమైన భారతదేశపుబిడ్డ. ఎక్కడపైన బహుమతులు బడయును—అందముగాను, బలముగాను, ఆరోగ్యముగానున్నది-అణాలు మూడు-లతోనే మీరు ఆనందకరమైన, బిడ్డయొక్క ముద్దులు ముచ్చటలు అనుభవించవలెను. నేడే దానిని కొనుడు, మీరుకూడ అదే చెప్పుదురు.

వనస్పతి టాయిలెట్ సబ్బులు ఏ యితర శ్రేష్ఠమైనసబ్బులో పోల్చినను యిది ఉత్తమమైన టాయిలెట్ సబ్బని అందరిచేతను స్థాపింపబడినది. గోద్రేజ్ వారి వాసి బ్రాండు టాయిలెట్ సబ్బులన్నిటికలెనే యీ పెద్ద క్రొత్త సబ్బు నూటికి 100 పాళ్లు పరిశుభ్రమైనది, జంతువులక్రొవ్వు కలియనిది. దానిలోని మూలికల మూలముచ్చటైన, మృదువైన, సువాసనగల సురుసు చిట్టచివరవరకు మీ చర్మమునందును నునుపుగాను, చల్లగాను నుంచును. అ. ఇ. చూ॥ (చిన్న పైజు కేకులుకూడ దొరుకును) అది నిజముగా అసమానమైన జాతీయ సబ్బుఅయివున్నది.

గోద్రేజ్ సోప్స్ లిమిటెడ్ సేల్సు డిపార్టుమెంటు డిలైల్ రోడ్ - బొంబాయి.

ఉద్యోగుల మార్పులు

మద్రాసు, జూన్ 14:—

డబ్ల్యు. ఒ. న్యూసాంగారు సెలవు నుండి రాగానే చిత్తూరుజిల్లా జడ్జిగ నియమింపబడిరి.

ఆర్. బోడిశ్వరరావునాయుడు గారు నెల్లూరుజిల్లా అడిషనలు ప్రిన్సిపాలు డివ్యూటీ కలక్టరుగ నియమింపబడిరి.

రా. సా. సి. సత్యనారాయణ చౌదరి గారు జూను 23 నుండి విశాఖపట్నంనుండి మచిలీపట్నజిల్లాజడ్జిగ మార్చబడిరి.

సి. బి. కోమునుగారు ఐ. సి. ఎస్. విశాఖపట్నం జిల్లాజడ్జిగ నియమింపబడిరి.

కేప్టను ఆర్. కనకసభాపతిగారు రూరలు సానిటేషం ప్రచారోద్యోగిగ నియమింపబడిరి.

పి. సుందరంగారు మదరాసు రిజర్వు హెల్త్ఆఫీసరుగ నియమింపబడిరి.

పి. బాలకృష్ణయ్యనాయుడుగారు విశాఖపట్నం జిల్లాబోర్డు ఇంజనీరుగాను, సి. నంకిబాబు పిల్లెగారు తాడిపత్రి బ్రిడ్జి ఇంజనీరుగను నియమింపబడిరి.

రా. సా. కె. గంగాధరరావునాయుడు గారు నెల్లూరు పోలీసు అసిస్టెంటు కమిషనరుగ నియమింపబడిరి.

పి. రామచంద్రరావునాయుడుగారు కడప ప్రేజెగీ డివ్యూటీ కలక్టరుగ నియమింపబడిరి.

ఎ. అజ్వసుగారు మదరాసు జిల్లా సెటర్నరీ ఆఫీసరుగ నియమింపబడిరి.

మదరాసు, జూన్ 15:—

పన్ జార్జిబోసుగారు నిన్నరాత్రి ఊదకమండలం పోయిరి.

కార్మికవ్యయం

మదరాసు నగరమునందు కార్మికుల జీవన వ్యయం జూను 7 వ తేదీతోఅంతమయ్యే వారమునందు జీవితవ్యయం సూచిన సంఖ్య 108 నలకు. గత 7 వారములకంటె యింతే యున్నది.

నిషేధాజ్ఞాప్రకారం వస్త్ర వ్యాపారములకు పోనిలచిన భారతీయప్రజాప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వ్యసులద్వారా ఇండియా ప్రభుత్వం అనుమతి బడి పోవచ్చునని ప్రభుత్వంవారు ప్రకటించిరి.

మెట్రోపాలిటన్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

మిక్కిలి అభివృద్ధియు జనాదరణీయమైన యీ లైఫ్ ఆఫీసువారు గుంటూరు, నంటూరు, కృష్ణా, తూర్పు, పడమట గోదావరి, విశాఖపట్నం జిల్లాలలో పలుకుబడి సమర్థతగల ఏజన్సీలు కావలెను. స్థానికవిలాసమునకు సరఖాస్తులు పంపుడు —

మద్రాస్ బ్రాంచ్:

3, ఎఱ్ఱబాలుశెట్టి వీధి, జి. టి., మద్రాసు.

తెనాలి యుద్ధసహాయ కమిటీ సమావేశము

తెనాలి, జూన్ 13:—

తెనాలి డివిజను యుద్ధ సహాయ కమిటీ సమావేశము ఆర్. డి. పాలు (డివ్యూటికలెక్టరు)గారి అధ్యక్షతను జరిగినది. నిధి యుద్ధసంఘం ఆలోచిస్తే ఏర్పాటు గావించి తెగిన సదుపాయములు కమిటీమెంబర్లు చేయవలయుననియు పరిధిగల యుద్ధ వార్తలను ప్రచారము గావించుటకు ఇరువురు ప్రచారకులను నియమించుటకు ఏర్పాటుగావింపవలెననియు తీర్మానింపబడెను. పిదప శ్రీ చింతలపూడి రామారావు (ప్రచారకకార్యదర్శి) శ్రీ చింతమనేని భావయ్యచౌదరి గార్లు ప్రస్తుత యుద్ధమునందు ప్రభుత్వంవారికి ఆర్థికముగాను, తదితరములుగాను సహాయము గావింపవలెననియు సైనికులుగా చేరినవారి కుటుంబముల యోగక్షేమములు విచారించి తెగినసహాయము గావింపవలెనని కోరిరి. (స్వ. వి.)

రాష్ట్రయుద్ధసంఘం

మదరాసు, జూను 13:—

నన్నరాష్ట్రి యుద్ధ సంఘ కార్య నిర్వర్గ సమావేశం నేడుదయం గవర్నరుగారి అధ్యక్షతను జరిగెను. రిక్రూటుమెంటు కమిటీకార్యదర్శికుండి చనిపోయిన పి. రామచేపుగారి మరణమునకు విచారం తెల్పుచు తీర్మానింపబడెను.

యుద్ధనిధికి రు. 5000 పైగా యిచ్చిన వారందరికి ప్రశంసాపత్రములను యిచ్చుటకు నిశ్చయించిరి. విమాన శిక్షణకు ఎంచబడిన వారికి ముందు ప్రారంభ శిక్షణ 15 దినములు

కార్పొరేషను ఎన్నికలు

మద్రాసు, జూను 15:—

పి. ఎస్. భాష్యంచెట్టిగారికి పోటీగా పాల్కుటవుసుండి కార్పొరేషను ఎన్నికలందు నిలచిన ఎం. కె. పణ్ణగంచెట్టిగారు తమ అభ్యర్థిత్వం ఉపసంహరించుకొనిన కారణాన భాష్యంచెట్టిగారికి పోటీయుండదు.

విమానదాడి రక్షణసంఘం

మదరాసు, జూన్ 15:—

మదరాసునగర విమానదాడి రక్షణసంఘం సర్ సి. బోసుగారి అధ్యక్షతను 14వ తేదీన పోటలో సమావేశమై, వాలంటరులకు గుర్తులు యివ్వవలెనని తీర్మానించబడెను. వారు 391 మంది యున్నారు. 880 మంది శిక్షణపొందుచున్నారు. 1619 మంది వాలంటీరులు చేరియున్నారు. మే 26వ తేదీ నరికి 1410 మందిగలరు. సోమవారంనుండి వాలంటరులకు క్రొత్తశిక్షణ [illegible] బడును.

ఇప్పుడున్న వాటరు మెయిలులు చెడిపోతే మంటలార్పుటకు ప్రత్యేకంగా నీరుయేర్పాటు చేసుకొనుట గూర్చి కమిటీవారు [illegible] చించి కొనుచున్నారు. బకింహాం కాల్వనుండి 100 పంపులు పట్టవలెనని టెయిలరి డాక్టరు పెట్టవలెనని నిశ్చయించిరి. ప్రథమ చికిత్స [illegible] యానికి ప్రత్యేకస్థానములలోను పనిచేయుటకు 37 నుర [illegible] లంగీకరించిరి. 250 మంది పేరులిచ్చిరి. 450 మంది కావలసియున్నారు. మంటలార్పు [illegible] నగరంలో అచ్చటచ్చట కాలుచు [illegible] మంటలార్చి [illegible] నిర్మించుట.

రాష్ట్రయుద్ధసంఘం

మదరాసు, జూను 13:—

సన్నరాష్ట్రి యుద్ధ సంఘ కార్య నిర్వర్గ సమావేశం నేడుదయం గవర్నరుగారి అధ్యక్షతను జరిగెను. రిక్రూటుమెంటు కమిటీకార్యదర్శికుండి చనిపోయిన పి. రామచేపుగారి మరణమునకు విచారం తెల్పుచు తీర్మానించబడెను.

యుద్ధనిధికి రు. 5000 పైగా యిచ్చిన వారందరికి ప్రశంసాపత్రములను యిచ్చుటకు నిశ్చయించిరి. విమాన శిక్షణకు ఎంచబడిన వారికి ముందు ప్రారంభ శిక్షణ 15 దినములు

మదరాసు విమానాశ్రయము [illegible] కు తీర్మానించబడెను.

హిందూమహాసభ నిర్ణయములు

ఆంధ్రపత్రిక

1941 సం. జూను 15 తేది ఆదివారము

బ్రిటిషు నౌకానిజయములు

హిందూమహాసభ సత్యాగ్రహమును విరమించెను

మధురతీర్మానమును అమలు చేయకుండుటకు నిర్ణయము

చెరసాలాప్రవేశము అవివేకమనుట

కాంగ్రెస్‌వారి సత్యాగ్రహోద్యమమువలన సభ నేర్చుకొన్న నీతి

కలకత్తా, జూన్ 14:—

అఖిల భారతహిందూమహాసభ సంఘము నేటిసాయంకాలము భవానీపూరునందలి అస్తోష్‌కాలేజిహాలులో శ్రీ వినాయకరావు కోరసావర్కారుగారి అధ్యక్షతను ప్రారంభమయ్యెను. నాలుగువందలమంది కమిటీసభ్యులలో 200 మంది సభకు వచ్చిరి.

సావర్కారు ప్రారంభోపన్యాసము

సభాధ్యక్షుడు ప్రారంభోపన్యాసము గావించుచు మధురసభలో 'సత్యాగ్రహము' విషయమై గావింపబడియుండిన తీర్మానముపై మహాసభవారినైఖరి యెటుండదగునో వివరించిరి. ఆయన యిట్లు చెప్పెను:—

దేశమునందలి స్థితిగతులను, అంతర్జాతీయ స్థితిగతులను విచారించి సభవారు నిర్ణయము గావింపవలెను. ముందుకు పోవలెనా వెనుకకు పోవలెనా యనువిషయము యెల్లప్పుడును ఉభయించుచునే యుండును. ముందుకువెళ్లుట ధీరులలక్షణము. ఐనను, మనలక్ష్యమునుబట్టి మన కర్తవ్యములను నిర్ణయించుకొనవలెను. ముందుకుపోవుటవలన మన ఆశయములు నెరవేరునో వెనుకకు వెళ్లుటే ఉత్తమము. వెనుకకుపోవుటవలన మనఆశయము నెరవేరునో వెనుకకు వెళ్లుటే ఉత్తమము. సత్యాగ్రహము విషయమై మధురసభవారు గావించినతీర్మానమును ప్రస్తుతము అమలు చేయకుండుటకు మనము తీర్మానింపబోవుచున్నాము. పోరాటములో సాధ్యమేది, అసాధ్యమేది యను విషయమును తెలియకుండ 'ఇదిగో మీకు మధుర తీర్మానమును రద్దుచేసినారు' అని ప్రజలు కేకలు పెట్టుచో అట్టివారు అజ్ఞానము ప్రకటించినవారగుదురు.

స్థితిగతులలో మార్పు

మధురతీర్మానము ఆమోదింపబడిన తరువాత రాజకీయస్థితిగతులు మారుటచేత హిందూసభవారు గూడ తమ వైఖరిని మార్చుకొనవలసియున్నది. రెండువైపుల నుండి యుద్ధము మనదేశమునకు దగ్గరగా వచ్చుచున్నది. అంతర్జాతీయస్థితిగతులు క్లిష్టమగుచున్నవి. దేశములో అల్లరులు జరుగుటచేత శాంతికి, భద్రతకు భంగము కలుగుచున్నది. చెరసాలలలో ప్రవేశించుటకు కాంగ్రెసువారు అవలంబించిన కార్యక్రమము విఫలమగుటవలన, మనము నీతిచేర్చుకొని దేశక్షేమమునకుగాను చెరసాలలలో ప్రవేశించు అవివేకకార్యమును ఆపుదుముగాక! అని సావర్కారుగారు చెప్పిరి.

తుపానుబాధితులకు సహాయము

అధ్యక్షుడు ప్రారంభోపన్యాసము గావించిన తరువాత, బెంగాల్, ఆసామ్, మలబారు మున్నగు ప్రదేశములలో గాలివానలవలన నష్టపడినవారి యెడల సభవారు సానుభూతి తెలిపిరి. హిందువులను వివిధప్రభుత్వములవారును ప్రజలను బాగుగా సహాయము చేయవలెననియు, ప్రభుత్వప్రవ్యయమును పంచిపెట్టుటలో పక్షపాతము చూపరాదనియు, ముఖ్యముగా హిందువులు మైనారిటీగా నున్న ప్రదేశములలో నట్టి విచక్షణకూడదనియు సభవారు తీర్మానించిరి.

ముఖ్యతీర్మానము

రెండు సరిహద్దులలో యుద్ధము శీఘ్రముగా మనదేశమునకు దగ్గరగా వచ్చుచున్నది. గనుకను, హిందువులపై దేశమంతట అత్యాచారములు జరుగుచుండుటవలనను దేశమంతట భారీయెత్తున సత్యాగ్రహమును ప్రస్తుతము ఆపుచేయవలెనని సలహా నిచ్చు ప్రధానతీర్మానముపై తరువాత చర్చ జరిగెను. మాంజీగారి చే ప్రతిపాదింపబడిన ఈ తీర్మానములో మధురతీర్మానానుసారము సావర్కరుగారికిని రాజప్రతినిధికిని జరిగిన ఉత్తరప్రత్యుత్తరములు, భారతరాజకీయస్థితిగతులు విషయమై ఇండియామంత్రి గావించిన ప్రకటనలు వివరింపబడెను. రాజప్రతినిధి కార్యనిర్వాహక వర్గ పునర్నిర్మాణము విషయమునను, పాకిస్థాను విషయమునను ముస్లిమ్‌లీగువారు కోరిన కోర్కెలను రాజప్రతినిధి నిరాకరించినందులకు తీర్మానము సంతృప్తి వెల్లడించెను. ఖాన్సారులపై ప్రభుత్వము వారు చర్య గైకొనుటకు తీర్మానము సంతసము తెలిపెను. మైనారిటీల రక్షణమునకు గవర్నరు బాధ్యుడని రాజప్రతినిధి ప్రకటించినను, సింధు సరిహద్దు ప్రదేశములు, బెంగాలు, పంజాబులలో హిందువుల క్షేమమునకు భంగము కలుగుచున్న విషయము తీర్మానము తెలిపెను.

దేశమంతట భారీయెత్తున సత్యాగ్రహము విరమింపబడినను స్థానికముగా హిందువుల రాజకీయ, వైజ్ఞానిక, మత, పౌరసత్వ హక్కుల రక్షణకై అవసరమగునో అఖిల భారత హిందూ వర్కింగ్ కమిటీ అంగీకారముతో చర్య గైకొనవచ్చునని తీర్మానము తెలిపెను. (1) హిందూ సంఘటనో ద్యమాభినులు దేశమంతట తమ సంస్థలను బలపరుచుకొనవలెను (2) నిర్మాణ కార్యక్రమము బాగుగా కొనసాగింపబడవలెను (3) హిందువులలో ఐకమత్యము, హెచ్చింపవలెను. (4) వాలంటీరు దళములను శక్తివంతములైనవిగా చేయవలెను (5) ఒక కోటి మంది పైనను హిందూమహాసభలో సభ్యులుగా చేర్పవలెను (6) హిందూ పరిశ్రమలను, హిందువుల వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలను అభిమానించి, హిందువులవద్దనే కొని హిందువులస్థితి అభివృద్ధి చేయవలెను అని తీర్మానము కోరెను.

డా॥ మూంజీ ప్రతిపాదనము

తీర్మానము యొక్క అర్థమును, వ్యాప్తిని వివరించుచు డా॥ మూంజీగారు త్రివిధముగా చెప్పిరి:—

చెరసాలలలో ప్రవేశించుపద్ధతి ప్రజల మనములలో గాఢముగా నాటుకొన్నది. మధురలో 'సత్యాగ్రహము' విషయమై సభవారు తీర్మానము గావించినప్పుడు రాష్ట్రములలో ఎన్నికలలో జయించి, రాష్ట్రీయ ప్రభుత్వములను నిర్మించు నుద్దేశ్యముతో సదరు తీర్మానమును గావించి యుండిరి. త్వరలో రాష్ట్రములలో ఎన్నికలు వచ్చును. ఈ ఎన్నికలలో గెలిచి, హిందూసభ వారు తమ సిద్ధాంతములపై ప్రభుత్వములను నిర్మింపవలసినచో ప్రజలదృష్టి నాకర్షించు చర్య గైకొనవలెనని మహాసభవారు, తాను గూడ తలచియుండిరి. తాము గూడ చెరసాలకు వెళ్లి, త్యాగముచేయగలిగినది. ఒక్క కాంగ్రెసువారు మాత్రమే గాదు. హిందూసభవారుగూడ త్యాగముచేయగలరు అని నిరూపింపదలచియుండిరి. హిందూ సభవారు ప్రభుత్వము నేర్పరుప గలుగుచో కాంగ్రెసు, లీగు ప్రభుత్వములకు హిందూసభ ప్రభుత్వములకును యెంత వారకలదో లోకమునకు స్పష్టము కాగలదని సభవారు తలచిరి. మధుర తీర్మానము ఈ ఉద్దేశ్యముతో గావింపబడెను.

చెరసాలలకు వెళ్లుదో నష్టము

స్థితిగతులు అకస్మాత్తుగా మారినవి. మతకలహములు వ్యాపించిన వివిధరాష్ట్రములలో హిందువులకు తగినరక్షణ యొసంగబడియుండలేదు. ఈసమయమున హిందూసభ నాయకులు చెరసాలలకు వెళ్లుచో హిందువుల క్షేమమును కాపాడి, హిందువులకు ఇతరులనుండి బాధకలుగకుండచేయగల వ్యక్తులు గాని, సంస్థలుగాని యుండవు.

హిందువుల హక్కులను, హిందువుల కొంపలను ప్రతిగ్రామములోను రక్షించుటకు హిందూయువకులు పూనుకొనవలెను. సత్యాగ్రహమునకు సంబంధించిన తీర్మానమును ఆపుటచాల యుక్తము, దేశభక్తి పూరితము నగుపని. అని డా॥ మూంజీగారు ప్రకటించిరి.

దేశపాండేగారి ఆక్షేపణ

మహాసభ వార్షికసభలో నామోదింపబడిన తీర్మానము అ. భా. కమిటీచే రద్దు చేయబడవచ్చునా లేక ఆపబడవచ్చునా యను విషయమై అధ్యక్షుడు నిర్ణయ మొసంగవలెనని మహాసభయొక్క అ. భా. కార్యాచరణ సంఘ కార్యదర్శి వి. జి. దేశపాండే గారు కోరిరి.

అధ్యక్షుని నిర్ణయము

అఖిలభారతకమిటీవారికి మహాసభవారికి కల అధికారము లన్నియు కలవు. మహాసభవారి తీర్మానములను రద్దుచేయుటకు గాని, ఆపియుంచుటకు గాని కమిటీకి అధికారము కలదు అని అధ్యక్షుడు నిర్ణయించెను.

భట్టర్జీగారి సమర్థనము

ఆహ్వానసంఘాధ్యక్షులు ఎన్. సి. భట్టర్జీగారు తీర్మానమును బలపరుచుచు సత్యాగ్రహము ప్రారంభించుట కిది యదనుకాదని చెప్పెను. మధురతీర్మానమును అమలుపరుచుటకు సభవారు సిద్ధముగా లేరని భట్టర్జీగారంగీకరించిరి. వివిధరాష్ట్రములలోను హిందువులస్థితి బాగుగాలేదు. గనుక హిందూ సభలలో చేరియున్నవారు నిర్మాణకార్యక్రమమును తీవ్రముగా కొనసాగింపవలెనని భట్టర్జీగారు ఉద్బోధించిరి.

తీర్మానమును విచారించుటకు అఖిలభారతకమిటీవారికి వ్యవధియొసంగవలెనని వర్కింగుకమిటీ సభ్యుడు నరేంద్రనాథదాసు ఎమ్. ఎల్. ఏ, గారు చెప్పగా తీర్మానముపై చర్చను అధ్యక్షుడు రేపు ఉదయమువరకు ఆపియుంచెను.

బెంగాల్ ప్రభుత్వవైఖరికి అసమ్మతి

బెంగాలులో జనాభా లెక్కలను ప్రభుత్వమువారు అపభ్రంశము చేసినందుకు సభవారు తీవ్రమగు అసమ్మతి తెలిపిరి. బెంగాల్ ప్రభుత్వమువారు జనాభాలెక్కలను మార్చకుండ ఇండియాప్రభుత్వమువారు జోక్యము కలిగించుకొని, బెంగాలువందలి హిందువులకు విశ్వాసము కలిగించవలెనని తీర్మానము కోరెను? ఈతీర్మానమును ఎన్. కే. బాసుగారు ప్రతిపాదించిరి. ఢిల్లీనాథవ్యులగు హరిబెవర్జీగారు బలపరిచిరి.

డిఫెన్సుఆర్డు అమలుకు అసమ్మతి

క్రమమైన రాజకీయాభిప్రాయములను, రాజకీయ ప్రచారమును అణించుటకు ప్రభుత్వమువారు డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సును అమలుపరుచుచున్నందుకు అసమ్మతి తెలుపు తీర్మానమును సభాకార్యదర్శి డా॥ వరదరాజులు నాయుడుగారు ప్రతిపాదించిరి. యుద్ధము సాకుచెప్పి ప్రభుత్వమువారు హిందువులమీద డిఫెన్సు ఆర్డర్ ప్రయోగించుచుండుట వలనను, ముఖ్యముగా హిందూ సంఘటనాభిమానులు, హిందూప్రచారకులపై చర్యగైకొనుచుండుటవలనను భారతదేశములో నిరంకుశ ప్రభుత్వనగ్నమువాగి పట్టు హెచ్చుచున్నదని తీర్మానము తెలిపెను.

అందరికి సమానరక్షణము

తరువాత సభవారు ఆమోదించిన తీర్మానము మతసఖ్యతకు సంబంధించినది. జాతీయతావినాశకరమగు మైనారిటీల కోర్కెలను ఆమోదించుటవలన మతసఖ్యత యేర్పడదు. విచక్షణలేకుండ నన్నివర్తుల అన్నికులములవారి హక్కులను రక్షించి, అన్నిభాషలకు, అన్ని విజ్ఞానములకు, రక్షణ యొసంగుటవలన మతసఖ్యత యేర్పడును. అని తీర్మానము తెలిపెను. మరియు ఒక మనుష్యునికి ఒకవోటుండవలెను. హిందూస్థానము ఒక్కజాతిగాను, ఒక్కదేశముగా నుండవలెను. అనితీర్మానము కోరెను.

శ్రీ రామస్వామిశాస్త్రిగారి ప్రతిపాదనము

తీర్మానమును దివి॥ బి॥ కే. ఎస్. రామస్వామిశాస్త్రిగారు ప్రతిపాదించుచు భారతదేశములో ప్రజాప్రతినిధిప్రభుత్వ మేర్పరుచుటనగా అన్నికాలములలోను అన్నిపరిస్థితులలోను భారతదేశము ఏకము, అవిభాజ్యము అని అంగీకరించుటయే యని చెప్పిరి.

సభ రేపు ఉదయమువరకు ఆపుచేయబడెను. రేపు ఉదయము సభవారు సత్యాగ్రహమునకు సంబంధించిన తీర్మానమును విచారింతురు.

హిందూమహాసభ వర్కింగుకమిటీ తీర్మానము

అంతర్జాతీయ పరిస్థితులు చాలక్లిష్టముగా నుండుటవల్లను, ఇరువల దేశములందు మతకలహములు హెచ్చుటవల్లను సత్యాగ్రహ విషయమై మధురసభవారు గావించియుండిన తీర్మానమును ప్రస్తుతము ఆపియుంచవలసినదని హిందూమహాసభ అఖిలభారత కమిటీకి సిఫారసుచేయుటకు వర్కింగ్ కమిటీవారు తీర్మానించిరి. 25 మంది సభ్యులలో 15 మంది సభకువచ్చిరి. ఇది సాయంత్రము అఖిలభారత కమిటీలో చర్చకువచ్చెను.

జనాభాలెక్కలు, వివిధరాష్ట్రములలో మత కలహములు, నిర్మాణకార్యక్రమము, వాలంటీరు సంస్థల నిర్మాణము, సైనికశిక్షణము, ఇటీవలవచ్చిన గాలివానల విషయమై సభవారు తీర్మానములను చర్చించిరి.

(అ. ప్రె)

ఆంధ్రూస్ స్మారకనిధి

కలకత్తా, జూను 13:—

ఆంధ్రూస్ స్మారకనిధికి యిప్పటికి రూ॥ 43212-12-5 మొత్తము విరాళములు అందినట్లు విశ్వభారతి పత్రికలో ప్రచురణ అయిన వార్తవల్ల తెలియవచ్చెను. వారి స్మారకమునకై తలపెట్టబడిన స్కీమునకు వలయు మొత్తము ధనములో యిది 10 వ వంతుమాత్రమేయని పత్రిక తెలుపుచున్నది.

(అ. ప్రె.)

ప॥ గో॥ జిల్లాబోర్డు

(*)

శ్రీ మాగంటి సీతారామదాసుగారు అధ్యక్షులుగా ఎన్నుకోబడుట

ఉపాధ్యక్షుని నిర్ణయాన్ని అధిక సంఖ్యాకులు నిర్లక్ష్య మొనర్చుట

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, జూన్ 13:—

అధ్యక్షస్థానము ఖాళీ అయినదీ లేనిదీ జిల్లాజడ్జికోర్టులో నిర్ణయింపబడనిదే అధ్యక్షుని ఎన్నిక జరుగరాదని లోకల్‌బోర్డుల ఇన్‌స్పెక్టరుగారు ఉత్తరునిచ్చారనీ అందుచే అధ్యక్షుని ఎన్నుకొనుటకుగాను పిలువబడిన నేటిదినం ప్రత్యేక సమావేశము రద్దుచేయబడినదనీ పశ్చిమగోదావరి జిల్లాబోర్డు ఉపాధ్యక్షులు మెంబరులందరకూ నోటీసులుపంపిరి.

దానిపైన ప్రత్యేకసమావేశము పిలువవలసినదిగా కోరినసభ్యులు, ఒకసారి సమావేశమును పిలిచినతరువాత దానిని తత్సమావేశకాలమునకు పూర్వమే రద్దుచేయుటకు అధ్యక్షునికి అధికారము లేదనీ, కనుక సమావేశము జరుగుటకు మినిట్సుబుక్కు వగైరాలతో సమావేశస్థలమును సిద్ధపరుచవలెననీ బోర్డు ఆఫీసు కార్యదర్శిగారిని కోరిరి. తరువాత 13 వ తేదీని 8 గంటలకు 19 సభ్యులు జిల్లాబోర్డు మేడమీద వరండాలో శ్రీ నంబూరి సోమరాజుగారి అధ్యక్షతను సమావేశమై శ్రీ మాగంటి సీతారామదాసుగారిని అధ్యక్షులుగ ఏకగ్రీవముగ నెన్నుకొనిరి. తీర్మాన ప్రతులను లోకల్‌బోర్డుల ఇన్‌స్పెక్టరుగారికిని, ప్రభుత్వ కార్యదర్శిగారికిని, కలెక్టరుగారికిని, వైస్‌ప్రెసిడెంటుగారికిని పంపునట్లు నిర్ణయించుకొనిరి.

వేసంగి హిందీతరగతులు

రాజమహేంద్రవరములో హిందీ ప్రచారము

రాజమహేంద్రవరం, జూన్ 13:—

హిందీ ప్రేమీమండలి యాజమాన్యమున మే 2 వ తారీఖునుండి జూన్ 10 వ తారీఖువరకు పట్టణమునకు వేరువేరుగ ఆరు కేంద్రములలో వేసంగి హిందీతరగతులు నడుపబడెను. మొత్తము స్త్రీలు, పురుషులు కలిసి 96 మంది ఈతరగతులలో హిందీ నభ్యసించిరి. వీరికి జూన్ 8 వ తారీఖున పరీక్షలు జరుపబడెను.

9 వ తారీఖు సాయంత్రము శ్రీ తిరుపతిరాయ కాంగ్రెసు భవనమందు ఈతరగతులసమాప్తి సందర్భమున బహిరంగసభ జరుపబడెను. శ్రీ నంబూరి బంగారయ్య బి. ఏ. బి. యల్. గారు అధ్యక్షతవహించిరి. 8 వ తారీఖున జరిగిన పరీక్షలలో ప్రథమ ద్వితీయోత్తీర్ణులకు బహుమతులాసంగబడెను. లిపికి ప్రత్యేకముగ బహుమతి ఈయబడెను. రావుబహదూరు అవసరాల రామారావుపంతులుగారు హిందీప్రాముఖ్యమునుగూర్చి మాట్లాడుచు, పాకిస్థాన్ ఆందోళనను గూడ ఆపుచేయవలెనంటే హిందీ ప్రచారమును చేయుట అవసరమని యుక్తియుక్తముగ సమర్థించుచు మాట్లాడిరి. శ్రీ నంబూరి శోభనాద్రి ఆచార్యులు "సాహిత్య శిరోమణి" గారు, శ్రీ అరవ ఆదినారాయణమూర్తి గారు హిందీని గురించి మాట్లాడిరి.

యుద్ధ వ్యతికూల ప్రచారమునకు ధర్మవరములో శిక్షలు

ధర్మవరం, జూను 13:—

యుద్ధ ప్రతికూల వాక్యము లుచ్చరించి యధికారులు యుద్ధసహాయమునకు విరాళములు సమకూర్చుటకు వీలులేకుండ చేసినందులకై యీక్రింది వారు నిర్బంధింపబడిరి.

1. పామయ్యగారి ఆవుల కొండన్న (ధర్మవరము) 2. కే. రామచంద్రయ్య (పెనుకొండ) 3. భీమవారి (గంగవరము) 4 అడపాల వెంకటరమణప్ప (కదిరి). పైనలుగురికి నిన్నటిదినము తాలూకా శిరస్తదారు న్యూసెన్సుక్రింద 8 దినముల శిక్ష విధించెను. వీరి నందరిని స్థానిక సబ్‌జైలులో నుంచిరి.

గత 4 వ తేదిని యుద్ధప్రతికూలప్రచారమునకై నిర్బంధింపబడి 8 దినములు శిక్ష విధింపబడి దాని ననుభవించిన యీక్రింది వారు నిన్న సాయంకాలము జైలునుండి విడుదలచేయబడిరి. శ్రీ గిరిరాజు ఆదినారాయణ, సఫారునారాయణ జజారుగోవిందు, గిరిరాజు చిన్నవెంకటరామయ్య, పొందే వెంకటనరసప్ప, పామయ్యగారి ఆవుల కొండన్న, రాప్తాటి సుబ్బన్న, సఫాక్ మల్లేసు, మేడా భాయప్పగార్లు. (స్వ. వి.)

మోరిలో కవుల సన్మానం

గొప్పవారియింట వివాహము

మోరి, జూన్ 12:—

మోరి గ్రామమునందు ప్రసిద్ధ చేనేత వస్త్రవ్యాపారులగు శ్రీ కుందేటి మహాలక్ష్మయ్యగారి తృతీయ కుమారుడు చిరంజీవి సుబ్బరాజుయొక్కయు, శ్రీ మహాలక్ష్మయ్యగారి సోదరుడు శ్రీ చినమహాలక్ష్మయ్యగారి కుమార్తె చి. సూర్యమహాలక్ష్మియొక్కయు వివాహమహోత్సవములు 8 తేది మొదలు 12 తేదివరకు అతివైభవముగ జరిగినవి.

వివాహప్రథమదివసమున కవిసార్వభౌమ బ్రహ్మశ్రీ శ్రీ పాదకృష్ణమూర్తిశాస్త్రిగారి అధ్యక్షతను కవులసన్మానము జరుపబడినది. గుంటూరు, కృష్ణ, ఉభయ గోదావరులనుండి 30 మందికిపైగా కవులు విచ్చేసిరి. వేటపాలెము నివాసులు వాగ్గేయకారక హర్యక్షు శ్రీ కట్టా అచ్చయ్యకవిగారు, చీరాల హైస్కూలు హిందీపండితులు, రాష్ట్రభాషావిశారదులు శ్రీ లేళ్ల సాంబశివరావుగారు, బెజవాడ మున్సిపల్ హైస్కూలు పండితులు ఉభయభాషాప్రవీణులు శ్రీ పింజల సుబ్రహ్మణ్యకవిగారు, శ్రీ ఊటుకూరి వేరయ్య లింగకవిగారు, శ్రీ చింతా సూర్యప్రకాశరాయకవిగారు, శ్రీ ఆసుజాల నరసింహమూర్తికవిగారు, శ్రీ సుదర్శన పత్రికాధిపతులున్ను, శ్రీ గోపరాజు వెంకటాచలపతిరాయకవిగారు మున్నగువారు గలరు—

ఈ వివాహములందు నిత్యము హరికథలు, వీణాగానములు భామాకలాపము మున్నగు వినోదములు జరుపబడినవి. 9 తేది రాత్రి రాజమహేంద్రవర నివాసులగు బి. వి. నరసింహారావు బి. ఎ. బి. ఇ. డి. గారు గావించిన భరతనాట్యమునందలి హావభావవిలాస సమన్వితములగు అభినయ నృత్యగానములు ప్రేక్షకులను ఆనందాబ్ధితరంగముల నోలలాడించినవి. దీనినిగూర్చి కవిసార్వభౌములు తమసంతోషమును వెల్లడించుచు మిక్కిలి ప్రశంసించిరి. పరునొకండవ తేది ఉదయము కవిసార్వభౌముల ఆధిపత్యమున బిరుదసన్మానసభ జరిగెను. ఈసభలో కృష్ణాజిల్లా పెడన గ్రామాధికారులు పరోపకారపారీణులు నగు బ్రహ్మశ్రీ భట్టజ్ఞాన కోటయ్యగారికి "సంఘసేవాధురీణ" బిరుదమును, పాలకొల్లు నివాసులు నిరంతరదాననిరతులు అగు బ్రహ్మశ్రీ జానమూలయ్యగారికి "వదాన్యశేఖర" బిరుదమును, శ్రీ పింజల సుబ్రహ్మణ్యకవిగారికి "కవిశేఖర" బిరుదమును, శ్రీ లేళ్ల సాంబశివరావుగారికి "కవికంఠీరవ" బిరుదమును, శ్రీ గోపరాజు వెంకటాచలపతిరావుగారికి "ఆంధ్రకవితా విశారద" బిరుదమును, శ్రీ చింతా సూర్యప్రకాశ రావుగారికి "కవిచంద్ర" బిరుదమును, గుంటూరుజిల్లా దేవాంగపేట నివాసులు శ్రీ గౌరాబత్తిని వెంకటేశ్వరరావుగారికి "మధురకవి" బిరుదమును ఇచ్చి సత్కరించిరి.

కవిసన్మానము

మోరి, జూన్ 12:—

తూర్పుగోదావరిజిల్లా రాజోలు తాలూకా మోరిగ్రామమునందు సుప్రసిద్ధచేనేతవస్త్ర వ్యాపారస్థులు కీ. శే. లైన చింతపట్ల సుబ్బారాయుడుగారి కుమార్లు సూర్యప్రకాశరావు అండ్ బ్రదర్సువారు గుంటూరుజిల్లా వేటపాలెం నివాసులును భారతమును గేయకావ్యముగా రచించినవారును "వాగ్గేయకారహర్యక్షు" బిరుదాంకితులును అగు బ్రహ్మశ్రీ కట్టా అచ్చయ్యకవిగారికి రు 116-0-0 లాసంగి సన్మానించిరి. యీ సన్మానసభ 11-6-41 తేదీ సాయంకాలము గం. 6 లకు శ్రీ సూర్యప్రకాశరావుగారి యింటివద్ద కృష్ణాజిల్లా పెడనవాస్తవ్యులును సంఘసేవాధురీణబిరుదాంకితులు బ్రహ్మశ్రీ భట్టజ్ఞానకోటయ్యగారి అధ్యక్షతను జరుపబడినది. సభలో కవికంఠీరవ లేళ్ల సాంబశివరావుగారు కవిశేఖర శ్రీ పింజల సుబ్రహ్మణ్యముకవిగారు కవిచంద్ర చింతా సూర్యప్రకాశరావుగారు శ్రీ పెండెం వెంకట్రాయలుగారు వదాన్యశేఖరజానమూలయ్యగారు కృష్ణాజిల్లాగ్రామోద్యోగులసంఘాధ్యక్షులును బందరుతాలూకా గ్రంథాలయసంఘాధ్యక్షులును అగు బ్రహ్మశ్రీ భట్టకుమారస్వామిగార్లు పుష్పస్వసించిరి. తరువాత వాగ్గేయకారహర్యక్షు కట్టా అచ్చయ్యకవిగారు తనను సన్మానించినందులకును ఉపన్యాసకులు తననుగూర్చి తెలియచేసిన విషయములకును సమాధానమొసంగుచు వకగంటసేపు మృదుమధురముగా పద్యగేయములను చదువుచు సభికుల నానందడోలికల నాడించిరి. శ్రీ చింతపట్ల వెంకటరత్నంగారి వందనములతో సభ ముగింపబడినది.

(పి. వి.)

పచ్చారిలో ట్రంకుటెలిఫోను

జబ్బల్‌పూరు, జూన్ 13:—

పచ్చారికిని యితర స్థలములకును ట్రంకు టెలిఫోను యీవారం ప్రారంభింపబడెను. ప్రధానకార్యదర్శి, నాగపూరులోని పరిశ్రమల డైరెక్టరుతో మాట్లాడిరి. (అ. ప్రె.)

నైజాం అష్టమాంధ్రమహాసభ



ఆహ్వానసంఘ కార్యవర్గం



సభాసింహద్వారం

కుప్పం తాలూకా జర్నలిస్టుమహాసభ

ద. ఇ. జర్నలిస్టు సంస్థాపనకు సూచన

లక్ష్మీపురం, జూన్ 13:—

మొన్ననిచట బి. రామస్వామయ్య బి. ఎ. బి. ఎల్. వారి అధ్యక్షతక్రింద కుప్పం తాలూకా జర్నలిస్టుమహాసభ సమావేశమాయెను. నిరుద్యోగి సంపాదకులు శ్రీ. యల్. సుందరరాజ అయ్యంగారు ప్రతినిధులను ఆహ్వానిస్తు జర్నలిస్టులకుపున్న యిబ్బందులనుగురించిన్ని అసోసియేషనుల ఆవశ్యకతనుగురించిన్నీ ముచ్చటించిరి. శ్రీ. ఎన్. కె. విశ్వనాథయ్య బి. ఎ. బి. ఎల్ గారు సభాప్రారంభోత్సవ మొనర్చిరి.

ఈక్రింది తీర్మానములు గావింపబడిన తర్వాత వందనములతో సభ ముగిసెను.

తీర్మానములు

(1) దేశోద్ధారకులైన శ్రీ యుతులు న్యాయపతి సుబ్బారావు శ్రీ. ఎస్. శ్రీనివాసయ్యంగార్ల అకాలమరణమునకు చింతిల్లుచు వారికుటుంబమునకు సానుభూతి నిలియపరచుచును, శ్రీ యల్. సుందరరాజ అయ్యంగారు నెలకొల్పిన నిరుద్యోగి అను తెలుగువార పత్రికను స్థిరస్థాయిగా వర్ధిల్లవలసినదిగా ఆశీర్వదిస్తున్ను చిత్తూరులో జిల్లాఅసోసియేషన్ నెలకొల్పుటకు తనుమైన శ్రద్ధతీసుకొన్నందులకు మదనపల్లి జర్నలిస్టు అసోసియేషన్ను అభినందించుచును, తిరుపతి జర్నలిస్టు శ్రీ యం. శ్రీనివాసాచార్యులువారు తిరుపతి మునిసిపల్ చేర్‌మెన్‌గా యెన్నుకొనబడినందులకు వారిని అభినందించుచును తీర్మానము లొనరింపబడెను.

దక్షిణ ఇండియా జర్నలిస్టుల సంఘమును నెలకొల్పవలెనని గూడ సూచింపబడెను.

యీ క్రింది వారిని తాలూకా జర్నలిస్టు అసోసియేషన్ కమిటిగా యెన్నుకోవడమైనది.

శ్రీ యల్. సుందరరాజ అయ్యంగారు అధ్యక్షులు, డి. రామబ్రహ్మం కార్యదర్శి, శ్రీ కె. రాజగోపాల్ శ్రీ బి. రంగనాయకులు శ్రీ వి. సి. సుబ్రహ్మణ్యంగార్లు సభ్యులుగాను ఎన్నుకోవడమైనది. (స్వ. వి.)

శ్రీ పరమహంసగారి జీవసమాధి

శ్రీం త్వష్టశృంగిరి ఆదిశంకర సరస్వతీ పీఠాధ్యక్షులగు శ్రీమద్దేవల అప్పలస్వామి రాజయోగాసక్తులితానంద పరమహంస ప్రణవవేదాధ్యాని శ్రీమత్ దేశికాచార్య మహంతు సద్గురుస్వాములవారు జ్యేష్ఠశుద్ధ త్రయోదశి విశాఖనక్షత్రయుక్త శనివారదినము ఉదయం 9గంటలకు జీవసమాధినొందిరి. తత్పూర్వమే శ్రీం స్వాములవారు మూడుదినములు తనకుసమాధియం దుంచమనిఆజ్ఞయిచ్చినందున శ్రీ స్వాములవారిని తదాజ్ఞానుసారము మూడుదినంబులు శివ్యబృందము సమాధియందుంచి మూడవనాడనగా జ్యేష్ఠశుద్ధ పౌర్ణమి జ్యేష్ఠనక్షత్రయుక్త సోమవారదినంబు సాయంసమయమందు సమాధి మూయడమైనది.

శ్రీవారి ఆత్మశాంతికి జూలై 8 వతేదిన పూర్ణాహుతి చేయుటకు నిశ్చయింపబడినది.

కాపవరపు నారాయణరావు.

మహిళాసంఘస్థాపన—గోవాడ

గోవాడ, జూన్ 12:—

నిన్న స్త్రీల వయోజనవిద్యాకేంద్రమునందు శ్రీ ఉప్పల లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను సమావేశమైరి. మహిళాసంఘములను గురించి ఎ. యల్. నారాయణ, బి. సత్యనారాయణ, వి. వి. రత్నంగార్లుపన్యసించిరి. తరువాత అధ్యక్షులు మహిళాసంఘావశ్యకతను గుర్తించియు, వారిస్వాతంత్ర్యవాంఛను గుర్తించియు నుపన్యసించిరి. తరువాత యీ క్రిందివారు కార్యకర్తలుగా నిర్ణయించబడిరి.

అధ్యక్షురాలు:-చదలవాడ సీతమ్మ,

కార్యదర్శి:-తుమ్మల చిన్నమ్మాయి, మరికొందరు సభ్యులుగా నెన్నుకొనబడిన తరువాత సభముగిసెను. (స్వ. వి.)

ధర్మవరం

ధర్మవరం, జూన్ 12:—

నేటిదినము తాలూకాస్థితులో తహసీల్దార్ శ్రీ బాలకృష్ణుగారు పంచాయతి ఎలెక్షనులు జరిపిరి. ఈ క్రిందివారు అధికమైన ఓట్లతో ఎన్నుకొనబడినట్లు ప్రకటింపబడెను. శ్రీ చింతా పెద్దగంగనాయకులు, రామానందుల వెంకటేశయ్యగారు.

(స్వ. వి.)

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.